సంపుటి : 9
సంచిక : 349
గురువారం
10 సెప్టెంబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-
E-PAPER

# విశ్వం వాయిస్

10 YEARS CELEBRATING
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.
SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT
CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999



# ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే...

- సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనే మూల మంత్రాలు
- గత పాలకుల పాపాల్ని కడిగి రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- 16 లక్షల ఎకరాలు 22ఏ జాబితా నుంచి తొలగింపు
- రీసర్వే 2.0 తో రాష్ట్రంలో భూ వివాదాలన్నీ పరిష్కారం
- పి.గన్నవరం 'మీ భూమి- మీహక్కు' గ్రామ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈపీడీసీఎల్ చేపట్టిన విద్యుత్ గ్రిడ్ ఆధునీకరణ పనులకు సీఎం శంకుస్థాపన

**పి.గన్నవరం, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే మూల మంత్రాలుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే ఉంటున్నానని వెల్లడించారు. రాష్ట్ర సచివాలయానికి మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చేలా చేయటమే అసలైన సుపరి పాలన అని దానికి కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పండువారిపేటలో నిర్వహించిన మీ భూమి- మీహక్కు గ్రామసభలో సీఎం పాల్గొని సీఎం ప్రసంగించారు. ప్రతి నెలలోనూ వీలైనన్ని సార్లు ప్రజల మధ్యకు వచ్చి బాగోగులు తెలుసుకుం టున్నానని అన్నారు. ప్రతినెలా మొదటి తేదీనేపేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ప్రజల్ని కలుస్తూ వారి కష్ట సుఖాలను తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కింద నాలుగో శనివారం హాజరవుతున్నట్టు సీఎం వివరించారు. పీ4తో సామాజిక బాధ్యత కింద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి చేస్తేనే సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని జీవన ప్రమాణాలు పెంచి అంతా గౌరవంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**భూమికి భద్రత ఇచ్చేలా..**

ప్రతీ నెలా 9 తేదీనే మీ భూమి- మీ హక్కు కార్యక్రమానికి హాజరై రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. భూమిపై రైతులు, యజమానులకు హక్కులు కల్పించేలా కూటమి ప్రభుత్వం మిగతా .. 2లో..

జోగి రమేష్ కుటుంబం నుంచి

# ప్రాణహాని ఉంది

నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించండి
గవర్నర్‌కు జోగి రమేష్ కోడలు మేఘన వినతిపత్రం



**అమరావతి, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** 'మా అత్తమామలు జోగి రమేష్, శకుంతల, నా భర్త రాజీవ్, ఇతర కుటుంబ సభ్యుల నుంచి నాకు, నా తల్లిదం డ్రులకు ప్రాణహాని ఉంది. మాకు రక్షణ కల్పించండి. నన్ను ప్రత్యక్షంగా, పరోక్షంగా వేధించినవారిపై

స్థానిక సంస్థల ఎన్నికలు

# కురుక్షేత్ర సంగ్రామం లాంటివి

- అధికార దుర్వినియోగం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ శ్రేణులు నిలబడాలని జగన్ పిలుపు
- సర్ ప్రక్రియలో 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని వెల్లడి
- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా



**తాడేపల్లి, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఒక 'కురుక్షేత్ర సంగ్రామం' లాంటివని వైసీపీ అధినేత జగన్ అన్నారు. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల ప్రయో గం, అక్రమ కేసులను ఎదుర్కొని వైసీపీ కార్యకర్తలు గట్టిగా నిలబడాలని పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో ఈరోజు నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరిట చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న ప్రయ త్నాల వెనుక స్థానిక ఎన్నికలను తప్పించుకునే కుట్ర ఉందనే అనుమానాలు ఉన్నాయన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా మిగతా .. 2లో..

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు

# ముహూర్తం ఖరారు

ఓటర్ల జాబితాల తయారీపై కమిషన్ కీలక ఆదేశాలు
సెప్టెంబర్ 19న తుది జాబితా ప్రకటన
లోపాలు లేకుండా ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు

**అమరావతి, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ఎన్నికల సం ఘం వడివడిగా అడుగులు వేస్తోంది. రాబోయే ఎన్నికలకు సంబంధించి ఫొటోలతో కూడిన పూర్తిస్థాయి ఓటర్ల జాబితాలను తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎటువంటి లోపాలకు తావులేకుండా పక్కాగా వ్యవహరించాలని మిగతా .. 2లో..

# శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

సెప్టెంబర్‌లో సాలకట్ల, అక్టోబర్‌లో నవరాత్రి బ్రహ్మోత్సవాలు - ఉత్సవాల షెడ్యూల్‌తో కూడిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన టీటీడీ
తిరుమల అన్నమయ్య భవనంలో విడుదల చేసిన ఛైర్మన్ బీఆర్ నాయుడు



**తిరుమల, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఖరారు చేసింది. 2026 సంవత్సరా నికి గాను సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల షెడ్యూల్‌ను అధికారి కంగా ప్రకటించింది. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఇప్పటి నుంచే ఏర్పాట్లను ముమ్మ రం చేస్తోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు సాల కట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. సెప్టెంబరు 15న సీఎం చంద్రబాబు స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ ఉత్సవాలకు సం బంధించిన పూర్తి వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, పాలకమండలి సభ్యులు బుధవారం తిరుమలలో ఆవి ష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశం సందర్భంగా ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు. బ్రహ్మోత్సవాల మిగతా .. 2లో..

తిరుమల నడక మార్గంలో

# మళ్లీ చిరుత

భక్తుల భయాందోళన



**తిరుమల, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారి దర్శనానికి పాదయాత్రగా వెళ్లే భక్తులను వన్యమృగాల భయం మరోసారి వెంటాడింది. అలిపిరి నడకమార్గంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. మెట్ల మార్గంలో 7వ మైలు దాటిన తర్వాత మండపం సమీపంలో చిరుత కనిపించడంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కొందరు మిగతా .. 2లో..

ఆత్మగౌరవంతో నిలబడేలా

# జనసేన పోటీ

15 నుంచి అందుబాటులోకి పవన్‌కల్యాణ్
జనసేన పీఏసీ ఛైర్మన్ మనోహర్




**అమరావతి, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** 'ఎట్టి పరిస్థితుల్లో జనసేన పార్టీ శ్రేణుల ఆత్మగౌరవం దెబ్బతినని రీతిలోనే జనసేన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలుస్తుంది. సీట్ల సర్దుబాటు, కేటాయింపు వంటి అంశాలు పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ చూసుకుంటారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన జనసైనికులు, వీర మహిళలకే స్థానిక సంస్థల ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యం ఉంటుంది. అందరూ సమష్టిగా పనిచేసి, 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాలి' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బుధవారం తాడేపల్లిలో పార్టీ మిగతా .. 2లో..

మనిషి స్వార్థపరుడు..

# రాజకీయ పార్టీయే శాశ్వతం

బొత్స సత్యనారాయణ



**విశాఖపట్నం, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** మనిషి అనేవాడికి స్వార్థం ఉంటుందని, రాజకీయ పార్టీయే శాశ్వతమని వైకాపా నేత, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం విశాఖలోని వైకాపా కార్యాలయంలో జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఆయనను మీడియా ప్రతినిధులు ఆయన మేనల్లుడు, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ చిన్న శ్రీను వైకాపాను వీడి తెదేపాలో చేరిన అంశంపై ప్రశ్నించగా 'పార్టీలోకి మనుషులు వస్తుంటారు, పోతుంటారు. పార్టీ పని పార్టీ చేస్తుంది. ఆయన పార్టీ మారడంలో వింత ఏముంది. ఇలాంటివి వైకాపాకు కొత్త కాదు' అని అన్నారు.

స్పీకర్‌పై దూషణ, అంటరానితనం ఘటనలపై

# సమగ్ర విచారణ : సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘోరమైన పదంతో దూషించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని.. కానీ తల్లిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. కుల వివక్ష, అణచివేతను తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. స్పీకర్‌పై దూషణ, ఎర్రవల్లిలో దళితులు నడిచారని రోడ్డును శుద్ధి చేసిన ఘటనలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నామని.. అంటరానితనం సహా సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో ఆయన మిగతా .. 2లో..

తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త..

# కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్‌కు గ్రీన్ సిగ్నల్
అరక్కోణం-రేణిగుంట మధ్య 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం
మూడు ప్రాజెక్టుల కోసం రూ. 10,021 కోట్లు కేటాయింపు
ఏపీ, తెలంగాణలో రైల్వే సామర్థ్యం పెంచడమే లక్ష్యం

**ఢిల్లీ, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** రైల్వే వ్యవస్థ సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలుగు రాష్ట్రాల్లోని రద్దీ మార్గాలతో సహా దేశవ్యాప్తంగా పలు మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. ఈ వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం మీడియాకు వెల్లడిం చారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం, తెలంగాణలోని ఘట్‌కేసర్-కాజీపేట సెక్షన్‌లో నాలుగో లైను నిర్మాణానికి మిగతా .. 2లో..


మాపై పోలీసుల దాడి, అవమానంపై

# గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో శాంతి భద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని బీఆర్ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. " రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను గవర్నర్‌కు వివరంగా తెలిపాం. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారు. అన్ని వర్గాలకు డిక్లరేషన్లు, బాండ్ పేపర్లు, అఫిడవిట్ల పేరిట 420 హామీలు ఇచ్చారు. ప్రజలకు హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు మిగతా .. 2లో..




# శాంటాక్లాజ్‌గా మారిన ట్రంప్

సిబ్బందికి భారీగా గిఫ్ట్‌లు



**సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సిబ్బందికి 45,000 డాలర్ల (సుమారు రూ. 42 లక్షల) విలువైన గిఫ్ట్‌లు ఇచ్చారు. క్రిస్మస్ సమయంలో శాంటాక్లాజ్ బహుమతులు ఇచ్చి నట్లుగా.. ట్రంప్ తన సన్నిహిత సిబ్బందిని మిగతా .. 2లో..

జైషే చీఫ్ మసూద్ అజర్

# మా దగ్గర లేడు

తాలిబన్ ప్రభుత్వం



**సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ అఫ్గానిస్థాన్‌లోనే ఉన్నాడంటూ పాకిస్థాన్ పదే పదే చేస్తోన్న వాదనకు తాలిబన్ ప్రభుత్వం తెరదించింది. అజర్ తమ మిగతా .. 2లో..

# 'మ్యాచ్ రేపు మొదలవుతుంది'..

9/11 ఉగ్రదాడికి ముందు మెసేజ్‌లు



**సెప్టెంబర్ 09, విశ్వం వాయిస్ న్యూస్ :** అగ్రరాజ్యం అమెరికాలో భీకర ఉగ్రదాడి జరిగి 25 ఏళ్లు కావొస్తోంది. సెప్టెంబరు 11, 2001 నాటి అల్‌ఖైదా మారణహోమం వేల కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ దాడికి సంబంధించి కొన్ని కీలక అంశాలు తాజాగా మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

# ప్రతి వారమూ ప్రజల మధ్యలోనే..

కృషి చేస్తోందన్నారు. గత పాలకులు రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వ్యవస్థను ధ్వంసం చేశారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి ప్రజల భూముల్ని కాజేసే ప్రయత్నం చేశారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసేశామని తెలిపారు. గత పాలకులు రీసర్వే పేరుతో అనేక ఘోరాలు, నేరాలు, పాపాలు చేశారని.. పూర్వీకుల నుంచి వచ్చిన వారసత్వ భూములపై కూడా తమ ఫోటోలు వేసుకున్నారని అన్నారు. సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకునే పిచ్చి ఏమిటో ఎవరికీ అర్థం కాలేదన్నారు. ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని 22ఏ జాబితాలో చేర్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అందుకే పటిష్టంగా రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి ఎక్కడా అవకతవకలు లేకుండా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తున్నామన్నారు. ఈ-కేవైసీ, క్యూఆర్ కోడ్ , బ్లాక్ చెయిన్ టెక్నాలజీ లాంటి భద్రతా ఫీచర్లను పెట్టి పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని అన్నారు.

**రెవెన్యూ సంస్కరణలు**

భూమికి భద్రత ఇవ్వటమే కూటమి ప్రభుత్వ అజెండా అని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ 8234 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 36 లక్షల రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చినట్టు సీఎం వివరించారు. వచ్చే మార్చి నాటికి 8,582 గ్రామాల్లో 56 లక్షల పాస్ పుస్తకాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆటో మ్యూటేషన్ సేవల్ని అందుబాటులోకి తెచ్చామని అన్నారు. వారసత్వ భూముల విభజనలో స్టాంప్ డ్యూటీని రూ.వెయ్యికే పరిమితం చేశామని అన్నారు. 1.25 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలిగిందన్నారు. తప్పులు సరిచేసి 16 లక్షల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించి సమస్యను పరిష్కరించామని వివరించారు. శెట్టిపల్లి కంగుంది, వట్టి చెరుకూరు, ముదినేపల్లి లాంటి చోట్ల దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న 244 కీలక భూ సమస్యలకు విముక్తి కల్పించామని అన్నారు. అమలాపురంలోని మాచవరం, ముమ్మిడివరం, రామచంద్రాపురం లో బ్రిటీష్ కాలంలో 1908 నుంచి 22 ఏ1 కింద భూములు నిషేధంలో ఉన్నాయని ఈ సమస్యను కూడా పరిష్కరిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. 56.37 ఎకరాల భూమిని 1410 మందికి లబ్ది కలిగేలా చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గొడ్డలి పార్టీ చేసిన తారుమారు చేసిన రికార్డుల్ని ప్రక్షాళన చేసి భూ సమస్యల్ని కొలిక్కి తెస్తున్నామని సీఎం వివరించారు.

**నిత్యం ప్రజల గురించే తపన**

నీటి భద్రతకు, భూమి భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో తీవ్రమైన ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నుంచి ఈ ఏడాది వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు.ఆ నీటిని వినియోగించుకుంటే రాష్ట్రానికి ప్రయోజనం కలిగేదని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రామ్ వాల్ కొట్టుకు పోయిందని.. రాజకీయ కక్షతో కాంట్రాక్టర్ని మార్చటంతో ప్రాజెక్టు ఆలస్యమైందని స్పష్టం చేశారు. 2024లో కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన మద్దతు ఢిల్లీలోనూ సంజీవనిగా పనిచేసిందని రాష్ట్రానికి ఎక్కువ నిధులు తెచ్చుకోగలుగుతున్నట్టు వివరించారు. ప్రజలకు మరింతగా మేలు చేసే అంశంపై రెండు రోజుల పాటు సమావేశం నిర్వహించి ఎమ్మెల్యేలకూ దిశానిర్దేశం చేశామన్నారు. జిల్లా కలెక్టర్లతోనూ సమావేశాలను నిర్వహించి క్షేత్రస్థాయిలో పౌరసేవల్ని అందించే అంశంపై స్పష్టంగా ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇన్ని రకాల ఆలోచనలతో ప్రజలకు మేలు చేస్తుంటే గొడ్డలి పార్టీ నిత్యం కుట్రలు పన్నుతూ అభివృద్ధిని అడ్డుకుంటోందని ముఖ్యమంత్రి ఆక్షేపించారు. అంతకు ముందు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఈపీడీసీఎల్ రూ.240 కోట్ల వ్యయంతో చేపట్టిన 3 ఫేజ్ కరెంటు ఇచ్చేలా గ్రిడ్ ఆధునీకరణ పనులకు సంబంధించి శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తదితరులు హాజరయ్యారు.

### జోగి రమేష్ కుటుంబం నుంచి

# ప్రాణహాని ఉంది

వెంటనే చర్యలు తీసుకోండి' అని వైకాపా మాజీమంత్రి జోగి రమేష్ కోడలు మేఘన.. గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కోరారు. తన తండ్రి అనంతకృష్ణగౌడ్‌తో కలిసి బుధవారం గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం అందించారు. 'నా తల్లిదండ్రులు నా పెళ్లికి రూ.5 కోట్లు ఖర్చుచేశారు. తర్వాత కొన్నాళ్లకే అత్తమామలు రూ.5కోట్ల అదనపు కట్నం, ఖరీదైన కార్లు, వజ్రాల నక్లెస్, వజ్రపు ఉంగరం తీసుకురావాలని వేధింపులు మొదలుపెట్టారు. గోవాకు వెళ్లినప్పుడు నాకు ఈత రాదని తెలిసినా నా భర్త పడవ పైనుంచి నీటిలోకి నెట్టేయడానికి ప్రయత్నించారు' అని ఫిర్యాదులో తెలిపారు. దీనిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారు. కేసును తెలంగాణకు మార్పించుకోవాలని మేఘనకు సూచించారు.

### స్థానిక సంస్థల ఎన్నికలు

# కురుక్షేత్ర సంగ్రామం లాంటివి

సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వ వర్గాలే చెబుతున్నాయంటే, ఎన్నికలు ఏ రీతిలో సజావుగా జరుగుతాయో అర్థం చేసుకోవచ్చని జగన్ ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నంత కాలం పారదర్శక ఎన్నికలు సాధ్యం కావని... నిత్యం ఏదో ఒక డ్రామా ఆడుతూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. గతంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను తీసుకెళ్లిన చంద్రబాబుకు 2019 ఎన్నికల్లో ప్రజలు అదే 23 సీట్లకు పరిమితం చేసి గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. దౌర్జన్యాలు, అబద్ధాలు ఎల్లకాలం సాగవని, రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలకు పార్టీ పూర్తి అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమైన వైఎస్ జగన్**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి సుదీర్ఘ పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా తాను చేపట్టబోయే రెండో విడత పాదయాత్రకు ముహూర్తం ఖరారు చేశారు. 2027 సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టత ఇచ్చారు. నేడు బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో జగన్ ఈ కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారం కోసం జగన్ ఇదే ఫార్ములాను అనుసరించిన విషయం తెలిసిందే. 2017 నవంబర్ 6న కడప జిల్లా ఇడుపులపాయలో 'ప్రజా సంకల్ప యాత్ర' పేరుతో ఆయన తన తొలి పాదయాత్రను ప్రారంభించారు. ఆ యాత్ర 341 రోజుల పాటు ఏకధాటిగా సాగి, 3,648 కిలోమీటర్ల దూరం కొనసాగింది. 2019 జనవరి 9న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో యాత్ర ముగిసింది. ఈ యాత్రలో భాగంగానే ఆయన 'నవరత్నాలు' పథకాలను ప్రకటించారు. ప్రజల నుంచి వచ్చిన అపూర్వ స్పందన, యాత్రలో తెలుసుకున్న సమస్యల ఆధారంగా రూపొందించిన ఈ హామీలు 2019 ఎన్నికల్లో వైసీపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించాయి. మళ్లీ అదే సెంటిమెంట్‌తో 2029 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా జగన్ ఈ రెండో పాదయాత్రకు సిద్ధమయ్యారు. 2027లో యాత్ర ప్రారంభించి, ఎన్నికల వరకు దాదాపు రెండేళ్ల పాటు ప్రజల మధ్యే ఉండాలని ఆయన భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ యాత్ర ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ వ్యూహరచన చేస్తున్నారు. త్వరలోనే ఈ పాదయాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, రూట్‌మ్యాప్‌పై స్పష్టత రానుంది. మొత్తం మీద 2029 ఎన్నికల సమరానికి జగన్ ఇప్పటినుంచే 'పాదయాత్ర 2.ఓ'తో సిద్ధమవుతున్న సంకేతాలు పంపారు.

### ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు

# ముహూర్తం ఖరారు

స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకు తన ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా కమిషన్ ముందుకు సాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 11న ఫొటో సహిత ఓటర్ల జాబితాలను ప్రదర్శించనున్నారు. దీని ద్వారా ఓటర్లు తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకునే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా రూపకల్పన చేయనున్నారు. ప్రతి గ్రామంలో ఓటర్లకు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులతో కూడిన కేంద్రాలను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టారు. ఈ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగాలని కమిషనర్ ఆదేశించారు. సెప్టెంబర్ 15న పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అధికారికంగా ప్రచురించనున్నారు. అదే రోజు నుంచి రెండు రోజుల పాటు అంటే సెప్టెంబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, మార్పులు-చేర్పులకు సంబంధించిన వినతులను స్వీకరించనున్నారు. ప్రజలు, రాజకీయ పార్టీల నుంచి వచ్చే సూచనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఓటర్లకు దూరభారం తగ్గించేందుకు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా కేంద్రాలను మార్చే అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. సెప్టెంబర్ 16న రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల కమిషన్ అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, భద్రతా చర్యలపై చర్చించనున్నారు. రాజకీయ పార్టీల సూచనలు, సలహాలను తీసుకుని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని కమిషన్ భావిస్తోంది. అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పిస్తామని, ఎటువంటి పక్షపాతానికి తావు లేకుండా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. సెప్టెంబర్ 18న పోలింగ్ స్టేషన్ల జాబితాకు జిల్లా కలెక్టర్ల ఆమోదం తీసుకోనున్నారు. జిల్లా స్థాయిలో అన్ని అంశాలను పరిశీలించి కలెక్టర్లు తుది ఆమోదం తెలపనున్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ 19న ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల తుది జాబితాను అధికారికంగా ప్రచురించనున్నారు. దీంతో ఎన్నికలకు సంబంధించిన తొలి ఘట్టం పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు రంగం సిద్ధమవుతుందని సమాచారం. గ్రామీణ ప్రజానీకం ఈ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. మొత్తంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని, ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించాలని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కమిషన్ కృతనిశ్చయంతో ఉంది. పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, నీడ, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు కల్పించాలని కూడా ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే ఎన్నికల తేదీలపై కూడా అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాల తేదీలు ఖరారు

సమయంలో జరిగే వాహన సేవలు, ఇతర ముఖ్య కార్యక్రమాల వివరాలను భక్తులకు సులభంగా తెలియజేసేందుకు దీనిని రూపొందించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేశారు. ఉత్సవాలకు విచ్చేసే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా కూడా బ్రహ్మోత్సవాల వివరాలను పంచుకున్నారు. టీటీడీ ప్రకటనతో శ్రీవారి భక్తుల్లో బ్రహ్మోత్సవాల సందడి మొదలైంది.

# తిరుమల నడక మార్గంలో మళ్లీ చిరుత

భయంతో కేకలు వేస్తూ వెనక్కి పరుగులు తీశారు. రెండు రోజుల క్రితం మధ్యాహ్నం 3 గంటల సమయంలో నరసింహస్వామి ఆలయానికి సమీపంలో చిరుత సంచరించినట్లు కొందరు భక్తులు తెలిపారు. తాజాగా 7వ మైలు వద్ద మరోసారి కనిపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వరుస ఘటనలతో నడకమార్గంలో వెళ్లేందుకు భక్తులు జంకుతున్నారు. ముఖ్యంగా పిల్లలతో, వృద్ధులతో కలిసి ప్రయాణించే వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ సమాచారం అందిన వెంటనే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విజిలెన్స్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నడకమార్గంలో కీలక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం భక్తులను ఒంటరిగా అనుమతించకుండా, గుంపులుగా మాత్రమే పంపిస్తున్నారు. చిరుత సంచరించినట్లు చెప్పిన ప్రాంతాల్లో భద్రతా సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ధైర్యంగా గుంపులుగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా, తిరుమల నడకమార్గంలో చిరుతల సంచారం కొత్తేమీ కాదు. గతంలోనూ పలుమార్లు చిరుతలు, ఎలుగుబంట్లు కనిపించడంతో భక్తులు భయాందోళనకు గురైన సంఘటనలు ఉన్నాయి. అప్పట్లో కూడా టీటీడీ ఇలాంటి భద్రతా చర్యలనే అమలు చేసింది.

### ఆత్మగౌరవంతో నిలబడేలా

# జనసేన పోటీ

పార్లమెంట్ నియోజకవర్గాల స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తలు, బృంద సభ్యులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'సెప్టెంబరు 15 నుంచి పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ మంగళగిరి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సమన్వయ కమిటీలు ఎప్పటికప్పుడు సమావేశాలు, టెలీ కాన్ఫరెన్స్‌ల ద్వారా అందించే మార్గదర్శకాలను పార్టీ శ్రేణులకు చేరవేయాలి. జనసేన పార్టీ బలాన్ని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని గుర్తించి.. అధ్యక్షుడికి నివేదించాలి. 12న ఎన్డీయే పార్లమెంటు స్థాయి సమావేశం, 15న శాసనసభా స్థాయి సమావేశాల్లో పాల్గొని మూడు పార్టీల సమన్వయం, అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించాలి' అని మనోహర్ అన్నారు. సమావేశానికి ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్ నాగబాబు హాజరయ్యారు.

### స్పీకర్‌పై దూషణ, అంటరానితనం ఘటనలపై

# సమగ్ర విచారణ : సీఎం రేవంత్

మాట్లాడారు. "కసబ్ వంటి ఉగ్రవాదులకు, స్పీకర్‌ను తిట్టిన వారికి తేడా లేదు. స్పీకర్‌కు క్షమాపణలు చెప్పి తప్పును సరిదిద్దుకోవాలని అన్ని పార్టీలు సూచించాయి. దళిత సభాపతిని అవమానించినందుకు అందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. స్పీకర్‌ను దూషించడాన్ని ఖండిస్తూ దళితులు డప్పులతో నిరసన తెలిపారు. ఎక్కడ కుట్ర జరిగిందో.. అక్కడ డప్పు మోగించి వాళ్లు నిరసన చేపట్టారు. ఫాంహౌస్‌కు చాలా దూరంలో డప్పు కొట్టారే తప్ప.. ఎవరినీ తిట్టలేదు, దాడి చేయలేదు. దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని మాత్రమే వారు కోరారు. కేసీఆర్ క్షమాపణ చెప్పకుండా మరో కుట్రకు ఆదేశించారు. సంధ్యారావు అనే నాయకురాలికి చెప్పి ఆ ప్రదేశాన్ని శుద్ధి చేయించారు. కేసీఆర్ ఆదేశాల మేరకే శుద్ధి చేశామని సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. పదేళ్లు సీఎంగా ఉన్న.. విజ్ఞత కలిగిన నాయకుడు ఇలా చేస్తారా?శుద్ధి చేయాల్సింది నేలను కాదు.. తరతరాలుగా వాళ్ల మనసుల్లో ఉన్న కుళ్లు, అంతరాలను శుద్ధి చేయాలి. దళితులు నడిచారని నేలను శుద్ధి చేయించిన దొర అహంకారాన్ని శుద్ధి చేయాలి. దళితులను అవమానించిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షిస్తాం. సెప్టెంబర్ 6న ఫాంహౌస్‌లో భేటీ మొదలుకొని ఆ తర్వాత జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరిపిస్తాం. అంటరానితనం ప్రదర్శించిన వారిపై చర్యలకు ఆదేశిస్తున్నాం. కుట్రలు చేసిన వారిని, అమలు చేసిన వారిని కోర్టు ముందు దోషులుగా నిలబెడతాం. ఈ ఘటనలపై విచారణకు విచారణాధికారిగా హైదరాబాద్ జాయింట్ కమిషనర్ విజయ్‌కుమార్‌ను నియమిస్తున్నాం. అసెంబ్లీ వద్ద మహిళలను ఇబ్బందిపెట్టిన ఘటనపైనా విచారణ చేపడతాం. విధుల్లో ఉన్న వారిపై జరిగిన దాడుల వివరాలను కూడా సేకరిస్తాం. ఎక్కడో ఉంటూ సూచనలు చేసిన వారు, అమలు చేసిన వారిపైనా సమగ్ర విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించేలా చర్యలు తీసుకుంటాం. రాజకీయాలకు అతీతంగా కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరముంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### తెలుగు రాష్ట్రాలకు రైల్వే శుభవార్త..

# కొత్త లైన్లకు కేంద్రం ఆమోదం

ఆమోదం లభించింది. 110 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ. 2,419 కోట్లు అవుతుందని అంచనా ఉంది. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ మీదుగా సాగే అరక్కోణం-రేణిగుంట మార్గంలో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుల పూర్తితో ఆయా మార్గాల్లో రైళ్ల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 10,021 కోట్లుగా కేంద్రం పేర్కొంది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం ద్వారా రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, సరుకు రవాణా, ప్రయాణికుల రైళ్ల వేగం కూడా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వీటిని 2029-30 నాటికి పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది.

### మాపై పోలీసుల దాడి, అవమానంపై

# గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం

అమలు చేయలేదని గవర్నర్‌కు వివరించాం. రైతుబంధు కింద గతంలో రూ.73వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు కనీసం యూరియా కూడా ఇవ్వట్లేదని తెలిపాం. రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా లేకుండా చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేశారో వివరించాం. పార్లమెంట్‌కు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే మేం కూడా నల్లరంగు టీషర్టులు వేసుకుని వెళ్లాం. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్లాం. ఎమ్మెల్యేలపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం. సబితపై పోలీసుల దాడి, అవమానంపై గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం. మాపై దాడులు చేసి... మాపైనే కేసులు పెట్టారని గవర్నర్‌కు వివరించాం. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదు" అని వివరించారు.

# శాంటాక్లాజ్‌గా మారిన ట్రంప్

ఆశ్చర్యపరిచారు. శ్వేత సౌధంలో తనకు సహకరించే నలుగురు సిబ్బందికి ఈ బహుమతులు ఇచ్చినట్లు పరిపాలన విభాగం విడుదల చేసిన ఖర్చుల లెక్కల్లో వెల్లడించారు. నివేదికల ప్రకారం.. ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ నటాలీ హార్ప్, కమ్యూనికేషన్స్ అడ్వైజర్ మార్గో మార్టిన్, ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఛాంబర్‌లైన్ హారిస్‌కు ట్రంప్ 45,000 డాలర్ల చొప్పున కానుకలు (ఒక్కొక్కరికి) ఇచ్చారు. ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డైరెక్టర్ వాల్ట్ నౌటాకు 20,000 డాలర్ల విలువైన గిఫ్ట్ అందించారు. ఆ ఉద్యోగులకు ట్రంప్ ఇచ్చిన బహుమతులు వారి ప్రభుత్వ విధులకు సంబంధించినవి కావని.. నైతిక ప్రమాణాల ప్రకారం అవి పూర్తిగా అనుమతించదగినవని వైట్ హౌస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### జైషే చీఫ్ మసూద్ అజర్

# మా దగ్గర లేడు

దేశంలో లేడని అఫ్గాన్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తమ భూభాగాన్ని ఇతర దేశాలపై దాడులకు ఉపయోగించుకోబోమని కాబూల్ మరోసారి తేల్చి చెప్పింది. 2019లో పుల్వామా దాడితో సహా వివిధ ఉగ్రదాడుల్లో కీలకంగా ఉన్న అజర్ కోసం భారత్ గతకొన్నేళ్లుగా గాలిస్తున్న విషయం తెలిసిందే. ఉగ్ర సంస్థలపై చర్యలు తీసుకోవాలన్న అంతర్జాతీయ ఒత్తిడి.. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తప్పించుకోవడానికి పాకిస్థాన్ తీవ్రంగా యత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే మసూద్ అజర్ 2019 మేలోనే డ్యూరాండ్ లైన్ దాటి అఫ్గానిస్థాన్‌కు పారిపోయాడని తరచూ ప్రచారం చేస్తోంది. ఉగ్రవాద సంస్థలకు నిధుల సరఫరాను అరికట్టడంలో విఫలం కావడంతో పాకిస్థాన్ 2018 - 2022 మధ్య ఎఫ్ఏటీఎఫ్ 'గ్రే' లిస్ట్‌లో ఉంది. ఇప్పుడు అజర్ తమ దేశంలో లేడని తాలిబన్ చేసిన ప్రకటన.. పాక్‌లోనే దాక్కున్నాడనే వాదనకు బలాన్ని చేకూర్చింది.

# 'మ్యాచ్ రేపు మొదలవుతుంది'..

వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారుతోంది. 9/11 ఘటనకు కొన్ని రోజుల ముందు.. ఉగ్రదాడిని హెచ్చరించేలా ఉన్న కొన్ని సందేశాలను అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆగస్టు 27, 2001న మాడ్రిడ్ కేంద్రంగా పని చేస్తున్న ఓ అల్‌ఖైదా సభ్యుడి టెలిఫోన్ సంభాషణను అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయి. "గద్ద తలను మేం విరిచేయబోతున్నాం" అనే అర్థం ఉన్న సందేశం అది. ఆ తర్వాత సెప్టెంబరు 10న అనుమానిత ఉగ్రవాదులపై నిఘా పెట్టగా.. 'మ్యాచ్ మొదలవబోతోంది' అనే మెసేజ్‌ను ఎన్ఎస్ఏ పసిగట్టింది. అదే రోజు అఫ్గానిస్థాన్‌లోని రహస్య ప్రదేశం నుంచి ఓ సందేశాన్ని గుర్తించింది. 'రేపే అతిపెద్ద మ్యాచ్ జరగబోతోంది. అది జీరో అవర్‌గా మారనుంది' అని ఆ మెసేజ్‌లో ఉంది. అయితే, దాడి జరిగిన మరుసటి రోజు (సెప్టెంబరు 12) వరకు ఈ సందేశాలను నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ డీకోడ్ చేయలేదని సమాచారం. దీని కంటే ముందు అదే ఏడాది మే నుంచి జులై మధ్య ఎన్ఎస్ఏ.. ఉగ్రదాడి జరగొచ్చన్న సంకేతాలిచ్చే సంభాషణలను దాదాపు 33 సార్లు పసిగట్టినట్లు సమాచారం. అయితే, అవి ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయనే విషయంలో యూఎస్ నిఘా వర్గాలు అంచనాకు రాలేకపోయాయి. ఈ క్రమంలోనే ముందు జాగ్రత్త చర్యగా జులై 4, 2001న జరిగిన ఆ దేశ స్వాతంత్ర్య దినోత్సవాలకు భద్రతను కట్టుదిట్టం చేశాయి. అయితే, ఈ వేడుకలకు దాదాపు రెండు నెలల తర్వాత అమెరికాలో ఈ ఉగ్రదాడి జరగడం గమనార్హం. నాటి మారణహోమంలో దాదాపు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఎడిటర్ వాయిస్

## ఢిల్లీతో కలిసి బెస్ట్ ర్యాంక్ కొట్టిన విశాఖ!

దేశ రాజధాని ఢిల్లీతో పోటీ పడడమే కాదు బెస్ట్ ర్యాంక్ ని విశాఖపట్నం అందుకుంది. దేశ రాజధానితో సమానంగా విశాఖ పెర్ఫార్మెన్స్ చేయడం ఇక్కడ విశేషం. ఏ విషయంలో అంటే కాలుష్య నియంత్రణలో. పకడ్బందీగా చర్యలు తీసుకుని విశాఖ దేశంలోనే మంచి ర్యాంక్ ని అందుకుంది. అలాగే ఢిల్లీ తో కలసి 21వ ర్యాంక్ ని సాధించింది. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో ఢిల్లీ విశాఖ 21వ ర్యాంక్ ని కలిసి పంచుకున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకులలో విశాఖ ఈ విధంగా ఇంట్రెస్టింగ్ రిజల్ట్ ని సాధించింది.

**తొలి ర్యాంక్ ఆ సిటీది :** స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకులలో లక్నోకు అగ్ర స్థానం దక్కింది. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో నంబర్ వన్ గా నిలిచింది. అలాగే ఇండోర్ రెండో స్థానంలో ఉంటే 195 పాయింట్లతో జబల్‌పూర్ మూడో స్థానంలో ఉంది. ఇక ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గత ఏడాది ఢిల్లీ 32వ స్థానంలో ఉంది. అయితే ఈసారి ఢిల్లీ తన ర్యాంకును మరింతగా మెరుగుపరుచుకోవడం విశేషంగా పేర్కొంటున్నారు. దేశంలో చూస్తే ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో ఉంటే పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి.

**ఈ ర్యాంకుల కథ ఏంటి :** ఏమిటీ ర్యాంకులు వీటి వెనక కథ ఏంటి అంటే ఈ ర్యాంకులు అందుకున్న నగరాల్లో కాలుష్యం పూర్తిగా తొలగిపోయింది అని కాదు, అయితే కాలుష్యం విషయంలో ఈ నగరాలు తీసుకుంటున్న కీలక చర్యలు, రోడ్లపై దుమ్ము ధూళి లేకుండా సక్రమంగా ఉంచడం, పేరుకుపోకుండా ఘన వ్యర్థాల తొలగింపు, వాహనాల ద్వారా పరిశ్రమల ద్వారా వెదజల్లే ఉద్గారాలను వీలైనంత మేరకు తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, కాలుష్యం మీద ప్రజలలో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులను జాతీయ స్థాయిలో ప్రకటిస్తారు. ఈ నగరాలలో గాలి నాణ్యత తక్కువగా ఉండొచ్చు అయితే కాలుష్య నియంత్రణ చర్యలు బలంగా అమలు అవుతున్నందువల్ల ఏదో నాటికి నాణ్యమైన గాలి ఆ నగరాలకు దక్కుతుందని అంటున్నారు. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తోంది.

**ఢిల్లీని స్ఫూర్తిగా :** నిజానికి ఢిల్లీ అంటేనే కాలుష్యం అని చెబుతారు. శీతాకాలంలో అయితే ఢిల్లీలో ఎవరూ ఉండలేని పరిస్థితి తలెత్తుతుంది. విపరీతంగా వచ్చే పొగమంచు అలాగే విషపూరితమైన గాలి ఉన్నప్పటికీ ఢిల్లీ కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకున్న చర్యలు గొప్పగా ఉన్నాయని అంటున్నారు. దీని వల్ల ఢిల్లీ ఏదో నాటికి కాలుష్యం కోరల నుంచి బయట పడుతుంది అని అంటున్నారు. అలా పది లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. ఇక విశాఖ విషయం తీసుకుంటే అంతకంతకు ఈ నగరంలోనూ కాలుష్యం పెరిగిపోతోంది. అయితే దానిని నిరోధించేందుకు సరైన సమగ్రమైన చర్యలు చేపడుతూ విశాఖ కూడా దీ బెస్ట్ అనిపించుకుంటోంది. అందుకే మంచి ర్యాంక్ ని పొందింది అని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## మిగతా లంచం ఇవ్వాలని వేధింపులు

### అనిశాకు చిక్కిన నారాయణపేట సబ్ రిజిస్ట్రార్



**నారాయణపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అనిశా విచారణలో లంచం తీసుకున్నట్లు ఆధారాలు బయటపడటంతో సబ్‌రిజిస్ట్రార్, ఆయన సహాయకుడిపై కేసు నమోదు చేసినట్లు అనిశా డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. డీఎస్పీ కథనం ప్రకారం... నారాయణపేట సబ్‌రిజిస్ట్రార్ లగిశెట్టి వెంకటస్వామి కొద్దిరోజుల క్రితం ఓ ఇంటి రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ.90 వేలు లంచం డిమాండ్ చేశారు. దీనికి అంగీకరించిన బాధిత వ్యక్తి రిజిస్ట్రార్ సూచన మేరకు కార్యాలయం సమీపంలో హోటల్ నిర్వర్తిస్తున్న నగేశ్‌కు రూ.50 వేలు ఆన్‌లైన్‌లో డబ్బులు జమ చేశారు. దీంతో ఆ రిజిస్ట్రేషన్ పూర్తయింది. అనంతరం మిగిలిన రూ.40 వేలు ఇవ్వాలని సబ్‌రిజిస్ట్రార్ తరచూ బాధితుడిని అడుగుతుండటంతో అతడు అనిశా అధికారులను ఆశ్రయించారు. దీంతో మంగళవారం అనిశా అధికారులు సబ్‌రిజిస్ట్రార్ లగిశెట్టి వెంకటస్వామి, మధ్యవర్తి నగేశ్‌ను కార్యాలయంలోనే అదుపులోకి తీసుకుని విచారించారు. లంచం డబ్బులు డిమాండ్, ఆన్‌లైన్ లావాదేవీలపై ఆధారాలు బయటపడటంతో వారిపై కేసు నమోదు చేశారు.

## కుటుంబ కలహాలతో అర్ధరాత్రి ఇల్లు వీడిన వివాహిత

### సకాలంలో రక్షించి, కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబానికి అప్పగించిన మహిళా రక్షక్ బృందం



**రాజమండ్రి, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలు, బాలికల భద్రతే ప్రథమ కర్తవ్యంగా జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 'శక్తి' మరియు 'మహిళా రక్షక్' బృందాలు 24 గంటలూ పటిష్ట నిఘా, గస్తీ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో అర్ధరాత్రి రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ఒంటరిగా, తీవ్ర ఆందోళనతో ఉన్న ఒక మహిళను గుర్తించిన ప్రభుత్వ రైల్వే పోలీసులు, వెంటనే స్థానిక మహిళా రక్షక్ టీమ్‌కు సమాచారం అందించారు. సమాచారం అందిన కొద్ది నిమిషాల్లోనే మహిళా రక్షక్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురైన సదరు మహిళ, అర్ధరాత్రి వేళ ఒంటరిగా విజయవాడ వెళ్లేందుకు సిద్ధమైనట్లు పోలీసులకు తెలిపింది. రాత్రి వేళ ప్రయాణాల్లో ఎదురయ్యే భద్రతా ప్రమాదాలను సున్నితంగా వివరిస్తూ, పోలీసులు ఆమెకు మనోధైర్యాన్ని కల్పించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ఆమె భర్తకు సమాచారం అందించి పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ఇరువర్గాలతో మాట్లాడి, భవిష్యత్తులో కలహాలు తలెత్తకుండా సామరస్యపూర్వకంగా కౌన్సిలింగ్ ఇచ్చి, మహిళను భర్తతో పాటు సురక్షితంగా ఇంటికి పంపించారు. సకాలంలో స్పందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళకు రక్షణ కల్పించిన మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ డి. శ్రీహరి రాజు, ఇన్‌స్పెక్టర్ మంగాదేవి, అలాగే మహిళా రక్షక్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు, బాలికల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా శక్తి, మహిళా రక్షక్ బృందాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని, ఆపదలో ఉన్నా లేదా కుటుంబ సమస్యలతో తీవ్ర ఆందోళనలో ఉన్నా మహిళలు ధైర్యంగా డయల్ 112 లేదా స్థానిక పోలీసులను సంప్రదించి సహాయం పొందవచ్చని అధికారులు సూచించారు.

## రైలు కింద పడి యువతి ఆత్మహత్య



**చెర్లోపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** గుత్తి పట్టణంలోని చెర్లోపల్లి కాలనీకి చెందిన మునిస్వామి కుమార్తె హేమ(20) కాల్వగడ్డ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపిన మేరక వివరాలు ఇలా ఉన్నాయి. హేమ కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతోంది. తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల్లో వైద్యం చేయించినా నయం కాలేదు. ఇటీవల హేమకు పెళ్లి ఖాయమైంది. దసరాకు వివాహం చేయాలని నిర్ణయించుకున్నారు. అంతలోనే ఘోరం జరిగిపోయిందని మృతురాలి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తండ్రి మునిస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## వాటర్ బాటిలు అధిక ధర.. రూ.7 లక్షలు ఫైన్!



**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అన్నవరం దేవస్థానంలో రూ.18 ఎమ్మార్పీ ఉన్న వాటర్ బాటిల్ను రూ.25కు విక్రయించిన దుకాణదారుడికి జిల్లా వినియోగదారుల కమిషన్ రూ.7 లక్షల భారీ జరిమానా విధించింది. పిఠాపురానికి చెందిన డి.వెంకటేశ్వరరావు ఫిర్యాదుపై విచారించిన కమిషన్ ఈ మేరకు తీర్పునిచ్చింది. బాటిల్ అదనపు ధరకు తోడు ఫిర్యాదుదారునికి రూ.10 వేల పరిహారం, కేసు ఖర్చులకు రూ.5 వేలు, వినియోగదారుల సంక్షేమ నిధికి రూ.7 లక్షలు 45 రోజుల్లోగా చెల్లించాలని దుకాణదారుడిని కోర్ట్ ఆదేశించింది.

## కడప కోప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియాలో అగ్ని ప్రమాదం



**కడప, విశ్వం వాయిస్ న్యూస్ :** బుధవారం ఉదయం 9 గంటల సమయంలో సీసీటీవీ స్పేర్ పార్ట్స్ తయారీ చేసే ఎల్ డిక్షన్ కంపెనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.







# కోనసీమలో గ్రౌండ్‌రెంట్ భూములకు విముక్తి

**అమలాపురం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 120 ఏళ్లుగా నిషేధిత జాబితాలో ఉన్న గ్రౌండ్‌రెంట్ భూములకు విముక్తి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రాపురం, అంబాజీపేట మండలం మాచవరం ప్రాంతాల్లోని గ్రౌండ్‌రెంట్ స్థలాలను 1908 చట్టంలోని సెక్షన్ 22ఏ(1) నిషేధిత జాబితా నుంచి తొలగించారు. అంబాజీపేట మండలం మాచవరం జయంతినగర్‌లో గ్రౌండ్‌రెంట్ భూముల్లో నివసిస్తున్న కుటుంబాల ఇళ్లకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారితో మాట్లాడారు. సుమారు 120 ఏళ్లుగా నిషేధిత జాబితాలో కొనసాగుతున్న ఈ భూములకు విముక్తి కల్పించి, వాటికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్‌రెంట్ స్థలాలను గ్రామకంఠం భూములతో సమానంగా పరిగణించి 22ఏ(1) నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అమలాపురం, మాచవరం, ముమ్మిడివరం, రామచంద్రాపురం ప్రాంతాల్లో మొత్తం 1,416 మంది నివాసితులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మొత్తం 1,281 సర్వే నంబర్లలోని 57.37 ఎకరాల భూములకు విముక్తి కల్పించినట్లు



ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇన్నాళ్లుగా నిషేధిత జాబితాలో ఉండటంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ నిర్ణయంతో పరిష్కారం లభించిందని తెలిపారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు ప్రతిష్టమైన చర్యలు చేపట్టండి : జేసీ అపూర్వ భరత్



**కాకినాడ, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2026-27 సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, రైతులకు అనుకూలంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణకు సంబంధించి జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ (డీపీసీ) సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. వ్యవసాయం, పౌరసరఫరాలు, సహకార, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, రవాణా, ఎఫ్‌సీఐ, ఏపీఎస్‌డబ్ల్యూసీ, అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ధాన్యం సేకరణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అపూర్వ భరత్ ధాన్యం సేకరణ కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్న రైతు సేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కేఎస్, పీపీసీలను అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు, ఇంటర్నెట్‌కంప్యూటర్లు, ప్రింటర్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు తదితరాలతో పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలన్నారు. సేకరణ ప్రారంభానికి ముందే కేంద్రాల సంసిద్ధతను అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని ఆదేశించారు.రైతుల వివరాలు, ఆధార్, పంట, రకం తదితరాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా ఈ-క్రాప్, ఈ-పంట,ఈ-కేవైసీ, సోషల్ ఆడిట్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వ్యవసాయ, సహకార శాఖల అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని ఖచ్చితం గానిర్ధారించేందుకు అవసరమైన మాయిశ్చర్ మీటర్లు అందుబాటులో ఉండేలా చూడాలని, రైస్ మిల్లుల పరిధిలోని వే బ్రిడ్జిలను లీగల్ మెట్రాలజీ అధికారులు తనిఖీ చేసి, అవసరమైన కాలిబ్రేషన్, స్టాంపింగ్ పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు. తూనికల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు.ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందినిముందుగానేనియమించి, వారికి తగిన శిక్షణ అందించాలని సూచించారు. అలాగే రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు తగిన సంఖ్యలో జిపిఎస్ ఆధారిత వాహనాలను గుర్తించి,ఆర్ ఎస్ కే లు/పీపీసీ లకు అనుసంధానం చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం నింపుటకు అవసరమైన గోనె సంచులను ముందుగానే తగినంత పరిమాణంలో అందు బాటులో ఉంచాలని, రైస్ మిల్లర్లు తమ పరిధిలోని యంత్ర సామర్థ్యం, గోదాములు, విద్యుత్, వే బ్రిడ్జిలు తదితర సౌకర్యాలను సిద్ధంగా ఉంచుకోవాలని జేసీ సూచించారు. సేకరణ కేంద్రాల్లో తగినంత మంది హమలీలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ, పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఈ - బి జి లు సమర్పించి,నిర్దేశిత ఎం ఓ యు లను సమర్పించిన తరువాతే ఆర్ ఎస్ కే లతో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాకు కేటాయించిన మొత్తం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని ఆర్ ఎస్ కే లు/పీపీసీ లకు సక్రమంగా కేటాయించి, రోజువారీగాపురోగతినిపర్యవేక్షించాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు.ధాన్యం సేకరణకు సంబంధించిన అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్య లను వెంటనే పరిష్కరించాలని సూచించారు.రైస్ మిల్లుల నుంచి సి ఎం ఆర్ ధాన్యం సకాలంలో ఎఫ్‌సీఐకి చేరేలా చర్యలు తీసుకోవడంతో పాటు, ఏపీఎస్‌డబ్ల్యూసీ, ఎఫ్‌సీఐ తో సమన్వయం చేసుకుని అవసరమైన గోదాం సామర్థ్యాన్ని ముందుగానే అందుబాటులో ఉంచాలని జేసీ ఆదేశించారు. ధాన్యం సేకరణ తదుపరి పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారురైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను నిర్వహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఖరీఫ్ 2026-27 ధాన్యం సేకరణను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ దరఖాస్తులకు గడువు పొడిగించాలి

## ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్



**దేవీపట్నం, సెప్టెంబర్ 9, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో జరిగిన అఖిలపక్షం సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకం ద్వారా సామాజిక పెన్షన్స్ గ్రామ స్వర్ణ,గ్రామ వార్డు స్వర్ణ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవడానికి పది రోజులు మాత్రమే కాలవ్యవధి ఇవ్వడంతో పాటు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికేట్,ఇన్కమ్ సర్టిఫికెట్,ఓటరు ఐడి కార్డు,ఆధార్ అప్డేట్ హిస్టరీ,కరెంట్ బిల్లు,దివ్యాంగుల సర్టిఫికెట్ జిరాక్స్ తోపాటు ఆధార్ కార్డు లింక్ అయిన సెల్ ఫోన్ నెంబరు ఉంటేనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయడం జరుగుతుంది.ఈ ఆన్లైన్ విధానంలో సామాజిక పెన్షన్స్ కి అప్లై చేయాలంటే ఎస్టి వారికి 50 సంవత్సరాలు పైబడిన వారికి మరియు గిరిజనేతరులకు 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ వారికి కొంతమందికి క్యాస్ట్ సర్టిఫికెట్,ఇన్కమ్ సర్టిఫికెట్,దివ్యాంగుల సర్టిఫికెట్,ఆధార్ అప్డేట్ హిస్టరీ తమ వద్ద అందుబాటులో లేకపోవడంతో సామాజిక పెన్షన్స్ కు దరఖాస్తు చేయాలంటే పైన పేర్కొన్న జిరాక్స్ అన్ని తప్పనిసరిగా జత పరచాలి. ఒక క్యాస్ట్ సర్టిఫికెట్ గురించి రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేస్తే సుమారు 30 రోజులు కాల వ్యవధి ఇస్తున్నారు. ఇలాంటి సమయంలో సామాజిక పెన్షన్స్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పథకం ద్వారా పది రోజులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇవ్వడంతో వృద్ధులు,దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఎన్టీఆర్ సామాజిక పెన్షన్స్‌కి దరఖాస్తు చేయడానికి రెండు నెలలు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,శరభ వరం దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర ఈక రాంబాబు దొర కారం సీతారాముడు దొర,మడకం సుబ్బన్న దొర,జనసేన పార్టీ నాయకులు కురసం వెంకన్న దొర,భారత్ ఆదివాసీ పార్టీ స్టీరింగ్ కమిటీ జిల్లా ప్రచార కార్యదర్శి చవలం విద్యాసాగర్ మొదలైన వారు పాల్గొన్నారు.

పిల్లి దంపతుల ఆధ్వర్యంలో

# ప్రజాక్షేత్రంలో నిజం గెలిచింది కార్యక్రమం



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును 53 రోజుల పాటు రాజమహేంద్రవరం జైలులో నిర్బంధించిన ఘటనను స్మరించుకుంటూ కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో బుధవారం 'నిజం గెలిచింది' కార్యక్రమం నిర్వహించారు.వాకలపూడి మహాలక్ష్మినగర్‌లోని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కొవ్వొత్తులు వెలిగించారు. ప్రజాసేత్రంలో నిజం గెలిసింది అని 53 రోజుల జైలు నిర్బంధానికి గుర్తుగా 53 కొవ్వొత్తులను 'సిబియన్' అక్షరాల ఆకృతిలో పేర్చి ప్రదర్శించారు. బుద్ధుని విగ్రహం వద్ద 'నిజం గెలిచింది' అనే ప్లకార్డులను ప్రదర్శిస్తూ నాటి పరిణామాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ ఇన్చార్జి పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు మాట్లాడుతూ సెప్టెంబర్ 9ను రాష్ట్ర రాజకీయ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబునాయుడు నిజాయితీ, నిబద్ధతతో ప్రజలకు సేవలందించారని పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఆయనను అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించారని ఆరోపించారు. చంద్రబాబునాయుడి అరెస్టును నిరసిస్తూ రాష్ట్రంతో పాటు దేశ, విదేశాల్లోని తెలుగువారంతా ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్యానికి మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర విజన్--2047' లక్ష్యాన్ని సాధించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









### మూడేళ్ల క్రితం జరిగిన

# అరెస్టు ఘటనను గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు

**అమలాపురం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** వైసీపీ హయాంలో మూడేళ్ల క్రితం తనను అన్యాయంగా అరెస్టు చేసిన ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకున్నారు. నాడు జరిగిన పరిణామాలను సభలో వివరించారు. జగన్ నైజంతో పాటు, మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా చంద్రబాబు ప్రస్తావించారు. మూడేళ్ల క్రితం సెప్టెంబర్ 9న తనను ఎలాంటి తప్పు లేకుండా అన్యాయంగా అరెస్టు చేశారని చంద్రబాబు తెలిపారు. 48 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, 31 ఏళ్ల క్రితం తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని చెప్పారు. విలువలతో కూడిన రాజకీయాలు చేయడంతో పాటు పేద ప్రజలకు, తెలుగు జాతికి న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. తనపై అనేక మంది ఆరోపణలు చేసి కోర్టులను ఆశ్రయించారని, అయితే తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయలేకపోయారని తెలిపారు. అదే తన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమన్నారు. రాజకీయాలపై కుటుంబం ఆధారపడకూడదనే ఉద్దేశంతో 36 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాన్ని ప్రారంభించామని, తాను ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో కుటుంబ వ్యాపారాన్ని తన సతీమణికి అప్పగించానని చెప్పారు. తనకు ధన వ్యామోహం లేదని, తెలుగు జాతి బాగుండాలనే నిరంతరం ఆలోచిస్తానన్నారు. నంద్యాలలో ఓ సమావేశానికి వెళ్లిన సమయంలో అర్ధరాత్రి తనను అరెస్టు చేస్తామని అధికారులు వచ్చారని చంద్రబాబు తెలిపారు. తనపై ఆరోపణలు ఏమిటని ప్రశ్నించగా, అరెస్టు చేసిన తర్వాత చెబుతామని చెప్పారని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఉన్నపళంగా అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించారని చెప్పారు. తన జీవితంలో ఎన్నడూ ఊహించని సంఘటన ఓ దుర్మార్గమైన వ్యక్తి ఆలోచనల వల్ల జరిగిందన్నారు. తాను జైలులో ఉన్న



సమయంలో తనకు ఏమి జరుగుతుందోనని తెలుగు జాతి మొత్తం రోడ్లపైకి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. హైదరాబాద్‌లో కొందరు అడ్డుపడినా టెక్కీలు కూడా ముందుకు వచ్చి నిరసనలు తెలిపారని చెప్పారు. దేశ, విదేశాల్లోని తెలుగు వారంతా స్పందించారని, పవన్ కల్యాణ్ తనకు సంఘీభావం తెలిపేందుకు వస్తుంటే ఆయనను కూడా అడ్డుకున్నారని పేర్కొన్నారు. అయినప్పటికీ పవన్ కల్యాణ్ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా తనకు సంఘీభావం తెలిపారని అన్నారు. గత పాలకులు పెట్టిన కేసులను కోర్టులు కొట్టివేశాయని, ఈడీ వంటి సంస్థలు కూడా ఈ వ్యవహారంలో ఏమీ లేదని తేల్చాయని చంద్రబాబు తెలిపారు. గతంలో అచ్చెన్నాయుడు వంటి నేతలను బలవంతంగా అరెస్టు చేసి వేధింపులకు గురిచేశారని చెప్పారు. పవన్ కల్యాణ్ విశాఖపట్నం వెళ్తే అక్కడి నుంచి బలవంతంగా వెనక్కి పంపించారని, ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నో జరిగాయని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతీకారం తీర్చుకోవాలనుకుంటే ఒక్క నిమిషం చాలని, కానీ తాను ఆ పని చేయలేదని చంద్రబాబు తెలిపారు. తాను చాలా సౌమ్యంగా ఉంటానని, ఏమీ చేయలేకపోతున్నానని కొందరు అనుకున్నారని, అయితే తనకు సహనం ఎక్కువని చెప్పారు. తాను చేసే ప్రతి పని తెలుగు జాతికి న్యాయం జరగాలన్నదే లక్ష్యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆయన కుమారుడి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే చెప్పానని చంద్రబాబు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన కుమారుడిని చదువుకోవడానికి అమెరికా పంపిస్తే తిరుగుటపాలో వచ్చేశాడని స్వయంగా చెప్పారని పేర్కొన్నారు. కుమారుడి వ్యవహారాలతో ఇబ్బందులు భరించలేక అతన్ని బెంగళూరులోనే ఉంచారని ఆయన తల్లి విజయమ్మ మాజీ ముఖ్యమంత్రి రోశయ్యతో చెప్పుకుని బాధపడ్డారని, ఈ విషయాన్ని రోశయ్య స్వయంగా చెప్పారని చంద్రబాబు తెలిపారు. ఓ ముఖ్యమంత్రి తన కుమారుడిని బెంగళూరు వంటి ప్రాంతంలో ఉంచారంటే ఆ వ్యక్తి స్వభావం ఎలాంటిదో అర్థం చేసుకోవాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన కుమారుడిని ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్‌కు రానీయలేదని అన్నారు. బాబాయి వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలి వేటుతో కిరాతకంగా హత్య చేశారని చంద్రబాబు ఆరోపించారు. తెల్లవారితే ముఖ్యమంత్రిగా ఉన్న తనపై నిందలు మోపి తన పత్రికలో రాయించారని అన్నారు. తన చెల్లెలు సునీతను కూడా మోసం చేశారని ఆరోపించారు. నాడు దోషులందరినీ అరెస్టు చేసి ఉంటే పరిస్థితి ఇలా ఉండేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు తల్లిని, చెల్లెలిని కూడా ఆస్తి కోసం మోసం చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఇలాంటి వ్యక్తులతో రాజకీయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి

### కృత్తివెంటి వీర్రాజు పంతులు క్రీడా ప్రాంగణం అభివృద్ధికి ప్రత్యేక కృషి – సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్



**రామచంద్రపురం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం విద్యాదాత కృత్తివెంటి వీర్రాజు పంతులు క్రీడా ప్రాంగణం అభివృద్ధితో పాటు విద్యాసంస్థల ప్రగతికి అన్ని విధాలుగా కృషి చేస్తామని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్, కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రోత్సాహం, సహకారంతో క్రీడా రంగానికి మరింత ఊతం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రామచంద్రపురంలోని కృత్తివెంటి వీర్రాజు పంతులు క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన 51వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో రామచంద్రపురం ప్రాంతంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి మాట్లాడుతూ రామచంద్రపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలికలతో పాటు బాలుర జట్లకు కూడా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలుర జట్టు శిక్షణ ఈ నెల 11వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ నెల 24వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు విజయవాడలోని వివిధ క్రీడా వేదికల్లో నిర్వహించే జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ బాలికల, బాలుర జట్లు పాల్గొంటాయని వెల్లడించారు. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి పోటీలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు, ఎంపిక కమిటీ కార్యదర్శి అప్పలరాజు, గంగాధర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సలాది నాయుడు మాస్టారు, డాక్టర్ చెలికాని రామారావు, డాక్టర్ కోట సతీష్ కుమార్, కట్టా నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, అప్పాజీ, పడాల బాబి, గొల్లపల్లి కృష్ణ, ఏసుదాసు, మురళి,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపురం టౌన్ 8వ వార్డులో గంగుమళ్లవారి వీధిలో

# గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమం


**రామచంద్రపురం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం టౌన్ 8వ వార్డులోని గంగుమళ్లవారి వీధిలో ఈరోజు నిర్వహించిన గడపగడపకు వైఎస్సార్ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు, వైఎస్సార్సీపీ రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ గారు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలను అడిగి తెలుసుకున్న పిల్లి సూర్యప్రకాష్ గారు, ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ 8వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపిస్తే 8వ వార్డు



అభివృద్ధికి మరింత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిల్లి సూర్యప్రకాష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాలను పరిశీలిస్తున్న

# రావులపాలెం సచివాలయ సిబ్బంది



**రావులపాలెం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో గణేష్ మండపాలు ఎంత హైట్ లో వేస్తున్నారు ఎంతమంది ఈ మండపానికి జవాబుదారితనంగా ఎవరు ఉంటారు మండపం సైజు ఎంత విగ్రహం సైజు ఎంత ఎప్పుడు నిమజ్జనం చేస్తారు ఎక్కడ నిమజ్జనం చేస్తారు మైక్ సెట్ పెడుతున్నారా లేదా ఇవన్నీ వివరాలు సేకరించి సచివాలయ సిబ్బంది పోలీసువారి గణేష్ మండపాల యాప్ ద్వారా సచివాలయ పోలీసులు పరిశీలించి కమిటీ సభ్యులు ఫోన్ నెంబర్లతో సంతకాలు చేయించుకుని పోలీసువారి తెలియజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సచివాలయం 1బి వరలక్ష్మి సచివాలయం 2 ఎమ్మెస్ రత్నమాంబ శ్రీశ్రీశ్రీ గౌతమి వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులైన మంగిన శ్రీను సబ్బిళ్ళశ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# నిజం గెలిచింది.. సత్యమే నిలిచింది

### చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ 53 కొవ్వొత్తులతో నిరసన





**రావులపాలెం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసిన రోజు రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశవ్యాప్తంగా, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలకు ఒక బ్లాక్ డేగా, చీకటి రోజుగా నిలిచిపోయిందని నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అప్పట్లో రాష్ట్రంలోనూ, దేశంలోనూ, విదేశాల్లోనూ ప్రజలు రోడ్లపైకి వచ్చి ఉద్యమించారని గుర్తుచేశారు. మూడు సంవత్సరాల క్రితం జరిగిన చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ, ఆయనపై అప్పటి ప్రభుత్వం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, నిర్భయంగా ఎలాంటి విచారణ అయినా చేసుకోవచ్చని, దేనికైనా సిద్ధంగా ఉన్నానని చంద్రబాబు నాయుడు అప్పుడే స్పష్టం చేశారని తెలిపారు. తదుపరి జరిగిన న్యాయపరమైన ప్రక్రియలు, విచారణల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు పై మోపిన ఆరోపణలపై వాస్తవాలు ప్రజలకు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. ఎలాంటి తప్పు చేయని ఒక మహానేతను రాజకీయ కక్షతో 53 రోజుల పాటు నిర్బంధించడం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు. "అప్పుడే అందరూ అన్నారు.. నిజం గెలుస్తుందని. అదే జరిగింది. చివరికి నిజమే గెలిచింది, సత్యమే నిలిచింది" అని అన్నారు. రాష్ట్రానికి అనేక సంవత్సరాలుగా సేవలందిస్తూ, అభివృద్ధికి బాటలు వేసి, ప్రజలకు అండగా నిలిచిన అపార అనుభవం కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు ని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు 53 రోజుల అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ, ఆ ఘటనను ప్రజలకు మరోసారి గుర్తుచేస్తూ మూడు సంవత్సరాల అనంతరం 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రి వాసంశెట్టి సుభాష్ , కార్పొరేషన్ చైర్మన్ అనంత కుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. నాడు చంద్రబాబు నాయుడు ని అర్ధరాత్రి అరెస్ట్ చేసిన రోజే వైసీపీ పతనానికి, జగన్ మోహన్ రెడ్డి పతనానికి పునాది పడిందని నాయకులు పేర్కొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో వైసీపీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని గుర్తుచేశారు. "ప్రజలు అన్నింటినీ గమనిస్తూనే ఉంటారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు? ఎవరు కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు? ఎవరు ఈ రాష్ట్రానికి నిజమైన సేవలు అందిస్తున్నారు? అనే విషయాలను ప్రజలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే ఉంటారు. దీనికి ఇదొక చక్కటి ఉదాహరణ" అని నాయకులు పేర్కొన్నారు. ప్రజా తీర్పే అంతిమ తీర్పు అని, అభివృద్ధి, ప్రజాసేవకు ప్రాధాన్యతనిచ్చే నాయకత్వాన్ని ప్రజలు ఎప్పటికీ ఆదరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహార పంపిణీ

**రామచంద్రపురం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** భవాని వెంకట్ మాధవరపు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 మంది గర్భిణీ స్త్రీలకు పళ్ళు, పాలు, రొట్టెలు అందజేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి భవాని మాట్లాడుతూ, మానవసేవే



మాధవసేవ అని నమ్మిన వ్యక్తులుగా ట్రస్ట్ నిర్వాహకులు ఇతరులకు ఆదర్శమని కొనియాడారు. ట్రస్ట్ సభ్యులు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో ఉన్న పేదల పట్ల దయ చూపుతూ మనకున్న దాంట్లో కొంత సహాయం చేయాలనే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని, భవిష్యత్తులో ఈ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. మరొక మెడికల్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలంతా మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, వైద్యుల సలహాల మేరకు మందులు వాడుతూ భావితరాలకు ఆరోగ్యవంతులైన శిశువులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ నోడల్ ఆఫీసర్ జి. కమల శేషు, ఎంపీహెచ్‌వో వైకుంఠ రావు, హెచ్‌వీ, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజం నిప్పులాంటిది - నిజానికి ఎప్పటికీ ఓటమి ఉండదు

తుని ఎమ్మెల్యే యనమల దివ్య



**కోటనందూరు, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : నిజం నిప్పులాంటింని నిజానికి ఎప్పటికీ ఓటమి ఉండదు ఉండబోదని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.వ్యవస్థలను విధ్వంసం చేసి కక్షపూరితంగా నవ్యాంధ్ర పునర్నిర్మాణ కర్త చంద్రబాబు నాయుడు పై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్‌లో ఏదో అవినీతి జరిగిందని అవినీతి మరక అంటించాలని, అక్రమఅరెస్టుతో చంద్రబాబు నాయుడు ని 53 రోజుల పాటు జైలులో నిర్బందించి జగన్ రెడ్డి నానా హైరానా చేసి తన సైకో బుద్దిని బయట పెట్టుకున్నారని ఆమె మండిపడ్డారు. నీతి నిజాయితీ, నిబద్ధత గల చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానంలో ఇమిడి ఉందని అందుచేతనే ఆయన కడిగిన ముత్యమని ఆమె పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘం రాజకీయ చరిత్రలో చంద్రబాబు నీతి నిజాయితీ నిబద్ధతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎనలేని సేవలు అందించారని ఎమ్మెల్యే దివ్య అన్నారు. ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ఆనాటి వైసీపీ నేతల అవినీతి అక్రమాలను బయట పెడుతున్నందునే చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అక్రమంగా సెప్టెంబర్ 9వ తేదీన అక్రమంగా అరెస్టు చేసారని రాష్ట్ర చరిత్రలో ఆరోజు చీకటి రోజని దేశం రాజకీయాల్లో దుర్దినమని ఆమె పేర్కొన్నారు.చంద్రబాబు నాయుడి అరెస్టు ను నిరశిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏకతాటిపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకు అండగా నిలిచిన ఈవిషయాన్ని యనమల దివ్య ఈసందర్భంగా గుర్తు చేసారు. న్యాయస్థానాల్లో జరిగిన పరిణామాలు సైతం చంద్రబాబు నాయుడు కి అనుకూలంగా నిలిచాయని స్కిల్ కేసులో ఆయనపై మోపిన అభియోగాలు నిలువలేదన్నారు. అందుకే అంటున్నాం.. నిజాయితీకి ఓటమి ఉండదు న్యాయానిదే అంతిమ విజయమన్నారు ప్రజా నాయకుడు చంద్రబాబు ను అణగదొక్కేందుకు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన కుటిల రాజకీయంపై కన్నెర్ర జేసిన రాష్ట్ర ప్రజలు 2024సార్వత్రిక ఎన్నికల్లో బలమైన తీర్పు ఇచ్చి వైసీపీపై తమ అక్కసు ఆక్రోశాన్ని తమ తీర్పు ద్వారా ప్రపంచానికి చాటి చెప్పారని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో చావుదెబ్బ తిని 11 సీట్లకే పరిమితమైనా వైసీపీలో మార్పు కనబడలేదని ఆమె దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్యాంధ్ర పునర్నిర్మాణానికి అంకితమై పని చేస్తుంటే రాష్ట్ర అభివృద్ధికి వైసీపీ మోకాలడ్డుతుందని యనమల దివ్య ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా 16 వేలు పోస్టులకు ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటిస్తే దానిని అడ్డుకునేందుకు వైసీపీ 300లకు పైగా హైకోర్టులో కేసులు వేయిసిందని వీటినన్నింటినీ అధిగమించి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేస్తే ఓర్వలేక వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తుందని ఆమె మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడమే ఏకైక అజెండాతో పని చేస్తున్న వైసీపీ జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో ప్రభుత్వంపై బురద జల్లేందుకు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని యనమల దివ్య ఆరోపించారు ప్రజారాజదాని అమరావతి,బహుళార్ధ సాధక ప్రాజెక్టులయిన పోలవరం,వెలుగొండ, పట్టిసీమ వంటి సేద్యపు నీటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు జగన్మోహన్ రెడ్డి విఫల ప్రయత్నాలు చేస్తున్నారని యనమల దివ్య ఎద్దేవా చేసారు. అయినప్పటికీ విజనరీ నేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నవ్యాంధ్ర ప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుతారని స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో ఈమహాసంకల్పంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం - సామూహిక సీమంతం



**కోటనందూరు, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : కాకినాడ జిల్లా, కోటనందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 9వ తేదీన ప్రత్యేక వైద్య పరీక్షలు నిమిత్తము వచ్చే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం సామూహిక సీమంతం శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ నిర్వహిస్తున్నారు. అలాగే ఈరోజు కూడా గర్భిణీ స్త్రీలకు సీమంతం జరిపించి పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ (పీఎం ఎస్ ఎం ఎ) పథకంలో భాగంగా ఈరోజు 50 మంది గర్భిణీ స్త్రీలు ప్రత్యేక వైద్య పరీక్షలు నిమిత్తం వచ్చారని, వీరికి పౌష్టికాహారం అందించి సీమంతం జరిపించామని ఈ కార్యక్రమాలు గత కొంతకాలంగా దాతల సహకారంతో జరిపిస్తున్నామని అన్నారు. ప్రతి నెల ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వైద్యాధికారులు డాక్టర్ యామిని కావ్య, డాక్టర్ సుధాకర్ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు సేవా కమిటీ సభ్యులు, హెచ్ వి ఎస్ మేరీ, హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్, పీహెచ్సీ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులు ధ్రువీకరణ పత్రాలు పొంది

# ప్రభుత్వ రాయితీలు వినియోగించుకోవాలి

జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**కోటనందూరు, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : కౌలు రైతులు కౌలు ధ్రువీకరణ పత్రాలు (సి.సి.ఆర్.సి కార్డులు) పొందడం ద్వారా ప్రభుత్వం అందించే వివిధ వ్యవసాయ ఫలాలను, ప్రయోజనాలను సులభంగా పొందవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. బుధవారం కాకినాడ జిల్లా, తుని మండలం, చామవరం గ్రామంలో నిర్వహించిన సభలో జాయింట్ కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.ప్రతి కౌలు రైతు తప్పని సరిగా కౌలు ధ్రువీకరణ పత్రాన్ని పొందాలని సూచించారు. ఈ కౌలు కార్డు ద్వారా వ్యవసాయ శాఖ నుంచి సబ్సిడీ విత్తనాలు, ఎరువులు మరియు ఇతర ఇన్‌పుట్‌లను పొందవచ్చని తెలిపారు.వీటితో పాటు బ్యాంకుల ద్వారా పంట పెట్టుబడి రుణాలు, ఇతర రుణ సదుపాయాలు పొందేందుకు అవకాశం ఉంటుం దని స్పష్టం చేశారు. కౌలు రైతులు తమ వివరాలను సంబంధిత అధికారుల వద్ద నమోదు చేసుకుని వెంటనే ధ్రువీ కరణ పత్రాలు పొందాలని జాయింట్ కలెక్టర్ సూచిం చారు. అర్హులైన కౌలు రైతులందరికీ ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ శాఖ సేవలు సమర్థవం తంగా అందేలా అధికా రులు చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చామవరం గ్రామానికి చెందిన పలు వురు కౌలు రైతులకు ఆయన కౌలు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వీ.టీ. రామారావు, తుని సహాయ వ్యవసాయ సంచాలకులు కే.జే. చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి, రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఖాళీ స్థలాలు హరిత వనాలుగా మారాలి

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ నాగబాబు



**కాకినాడ, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : పరిశ్రమలు ఖాళీ స్థలాలను హరిత వనాలుగా మార్చాలని ఏపీ గ్రీన్ చైర్మన్ నాగబాబు పిలుపునిచ్చారు. దివిస్ ల్యాబ్స్‌లో మొక్కలు నాటి,!పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణకు పరిశ్రమలు తమ గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించి, స్థానిక వృక్ష జాతులతో దట్టమైన పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేశారు. పరిశ్రమల యాజమాన్యాలు, ఉద్యోగులు సమష్టి బాధ్యతతో నిరంతరం కృషి చేసినప్పుడే పర్యావరణానికి మేలు చేసే స్థిరమైన గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ జిల్లా, తొండంగి మండలం, ఒంటిమామిడి గ్రామంలోని దివిస్ లేబొరేటరీస్‌ను ఆయన సందర్శించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమలో కొనసాగుతున్న గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, ప్లాంటేషన్ కార్యక్రమాలపై వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ నాగబాబు మాట్లాడుతూ "పరిశ్రమలు తమ పరిధిలోని ఖాళీ ప్రదేశాలను వినియోగించుకుని గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించాలి. పెద్దగా పెరిగే స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇచ్చి మొక్కలు నాటాలి. అనుకూలమైన ప్రతి చోట మియావాకి పద్ధతిలో దట్టమైన వనాలను అభివృద్ధి చేయాలి. పరిశ్రమలలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలన్నింటినీ దశలవారీగా హరిత వనాలుగా మార్చాలి. నాటిన మొక్కల సంరక్షణ, మనుగడపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి" అని పిలుపునిచ్చారు.

మూలపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: రావు అక్షయ్ ఆధ్వర్యంలో అందజేత! దివీస్ ల్యాబ్స్‌లో గ్రీన్ బెల్ట్ పరిశీలన అంతకు ముందు శ్రీ నాగబాబు గారు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ దివీస్ పరిశ్రమ ప్రాంగణాన్ని సందర్శించి, ఇప్పటికే అభివృద్ధి చేసిన గ్రీన్ బెల్ట్, మొక్కలు నాటిన ప్రాంతాలను పరిశీలించారు. అలాగే భవిష్యత్‌లో మరింత హరిత ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు ప్రస్తుతం చేపడుతున్న ప్లాంటేషన్ కార్యక్రమంతోపాటు, భవిష్యత్‌లో గ్రీన్ బెల్ట్‌ను మరింత విస్తరించేందుకు రూపొందించిన ప్రణాళికలను వారికి వివరించారు.

**ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొందాం**

దివిస్ లేబొరేటరీస్‌కు చెందిన 100 మందికి పైగా ఉద్యోగులతో కలిసి నాగబాబు మరియు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చురుకుగా పాల్గొనడాన్ని వారు అభినందించారు. ఇప్పటి వరకు పరిశ్రమ ప్రాంగణంలో వివిధ జాతులకు చెందిన మొత్తం 25,150 మొక్కలను నాటినట్లు పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. చివరగా దివిస్ లేబొరేటరీస్ ప్రతినిధులు పరిశ్రమ చేపడుతున్న సీఎస్ఆర్ కార్యక్రమాలపై వివరాలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవల కోసం కేటాయిస్తున్న సీఎస్ఆర్ నిధులు, వాటి వినియోగం, అలాగే సీఎస్ఆర్‌లో భాగంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు మరియు పరిశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజం గెలిచింది-కడిగిన ముత్యం చంద్రబాబు



**కోటనందూరు, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : నిజం.. నిజమే.. అంతిమ విజయం నిజానిదే. వైకాపా వ్యవస్థల విధ్వంస కాండలో నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణ కర్తపై సిల్క్ అవినీతి మరక అంటించిన చంద్రబాబును జైలుకు పంపించి మూడేళ్లు అయిన సందర్భంగా తుని పట్టణ తెలుగు దేశం పార్టీ నిజం గెలిచింది...కడిగిన ముత్యం చంద్రబాబు అంటూ దీపాలు వెలిగించారు.53 రోజుల పాటు చంద్రబాబు ను అన్యాయంగా నిర్బందించిన దుర్మార్గ చర్యను నిరశిస్తూ తుని కూటమి కార్యాలయంలో మహిళలు 53 దీపాలు వెలిగించారు.ముఖ్య అతిధిగా సీనియర్ నేత యనమల రాజేష్ హాజరయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి దీపాలు వెలిగించిన రాజేష్ అనంతరం క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్నారు.జిల్లా టీడిపి ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి సత్యనారాయణ, సీనియర్ నేత మోతుకూరి వెంకటేష్,గవర కార్పోరేషన్ డైరెక్టర్ మల్ల గణేష్,కారుమూరి భద్రరావు,పరవాడ తాత బాబు, షేక్ ఇషాన్,ఏస్కేవల్లి, కూరపాటి రఘు,బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**కోటనందూరులో....**

వైకాపా వ్యవస్థల విధ్వంసంలో నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి 53 రోజులు జైల్లో అక్రమంగా నిర్బంధించిన వైకాపా దుర్మార్గ చర్యలకు నేటితో మూడు సంవత్సరములు అయిన సందర్భంగా కోటనందూరులో మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ నిజం నిజమే అంతిమ విజయం నిజానిదే చంద్రబాబుపై ఎన్ని ఆరోపణలు చేసినా అవి నిజం కావని ఆనాడు జైల్లో బంధించిన తరువాత ప్రపంచ వ్యాప్తంగా ఆయన ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు రోడ్లెక్కి ధర్నా చేశారని అప్పుడు తెలిసింది చంద్రబాబునాయుడు విలువ ఏంటో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ తెలిసిందని నీతి నిజాయితీ గల నాయకుడు చంద్రబాబు ఒక్కడే అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలగా వెంకటకృష్ణారావు వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జున, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, అంకారెడ్డి వెంకట సత్యనారాయణ, కొరుప్రోలు రఘునాథ్, బోడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అక్రమ నిర్బంధానికి మూడేళ్లు






**కోటనందూరు, సెప్టెంబర్ 9 విశ్వం వాయిస్ న్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును 2023లో వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి 53 రోజులు జైల్లో నిర్బంధించి నేటితో 3 సంవత్సరాలు అయిన సందర్భంగా కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కే ఏ మల్లవరం, జగన్నాథపురం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కేఏ మల్లవరం గ్రామంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గాడి రాజబాబు ఆధ్వర్యంలో జగన్నాథపురం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు మాతిరెడ్డి భాస్కర రావు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ కుంటిత దీక్షతో పనిచేస్తుంటే వైఎస్ఆర్సిపి రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అమరావతి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాల్లో కూడా తన సోషల్ మీడియా ద్వారా విష ప్రసారం చేయిస్తుందని, 2024 ఎన్నికల్లో వైకాపా ని 11 సీట్లకే పరిమితం చేసిన మార్పు కనిపించలేదని ఈ సందర్భంగా తెలియజేశారు.



## మెయిన్ రోడ్డుపై ఆక్రమణలు..

# ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

- దేవిచౌక్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు దుకాణాల విస్తరణ
- చర్యలు తీసుకోవాలని వాహనదారులు, ప్రయాణికుల డిమాండ్




**గోకవరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** గోకవరం గ్రామంలోని ప్రధాన రహదారి ఆక్రమణలతో రోజురోజుకూ ఇరుకుగా మారుతోంది. దేవి చౌక్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు రోడ్డుకు ఇరువైపులా పలువురు దుకాణదారులు రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ మార్గంలో నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉండగా, దుకాణాల ముందు సామగ్రి, బండ్లు, ఇతర వస్తువులను రోడ్డుపైకి విస్తరించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వాహనదారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒక వాహనం వెళ్తుంటే ఎదురుగా వచ్చే మరో వాహనం తప్పించుకుని వెళ్లేందుకు కూడా తగినంత స్థలం లేకపోవడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతుందని పేర్కొంటున్నారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని ప్రయాణికులు అంటున్నారు. ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, ఆర్టీసీ బస్సులు ఒకేసారి ఈ మార్గంలో ప్రయాణించాల్సి రావడంతో గంటల తరబడి ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఆక్రమణలు బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు. "ప్రధాన రహదారినే ఆక్రమిస్తుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదు?" అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న రోడ్డు ఆక్రమణలను వెంటనే తొలగించి, దేవి చౌక్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్రధాన రహదారిని ఆక్రమణల నుంచి విముక్తి చేయాలని వాహనదారులు, ప్రయాణికులు, స్థానికులు అధికారులను కోరుతున్నారు. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సంబంధిత శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారతీయ సంస్కృతి ఎంతో శక్తివంతమైనది

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ & ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హెచ్.పురుషోత్తం






**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ సంస్కృతి ఎంతో శక్తివంత మైనదని, ఎందరో మహనీయులను తీర్చిదిద్దిన ఘనత మన సంస్కృతికి దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హెచ్. పురుషోత్తం అన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో భారత అణుశక్తి విభాగానికి చెందిన ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటా మిక్ రీసెర్చ్, కల్పకం సహకారంతో GGUలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక అణుశక్తి విజ్ఞాన ప్రదర్శనను డాక్టర్ పురుషోత్తం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, విద్యతో పాటు జ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. న్యూక్లియర్ ఎనర్జీ ప్రాముఖ్యతను, అది ఉత్పత్తి అయ్యే విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలని, 2047 నాటికి వికసిత్ భారత్ సాధనలో వారు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మొబైల్ ఫోన్లను వినోదం కోసం కాకుండా విజ్ఞాన సముపార్జనకు వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. "చిన్న కలలే పెద్ద శాస్త్రవేత్తలను తయారుచేస్తాయి" అని పేర్కొన్న ఆయన, విద్యార్థులు పెద్ద కలలు కనడంతో పాటు వాటిని సాకారం చేసుకునేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. APCOST సభ్య కార్యదర్శి, జజుూ ఆచార్య డాక్టర్ కె. శరత్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో న్యూక్లియర్ ఎనర్జీ సామర్థ్యాన్ని 2047 నాటికి 100 గిగావాట్లకు పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల్లో అణుశక్తి పట్ల అవగాహన పెంపొందించేందుకు IGCARతో కలిసి ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు మాట్లాడుతూ బొమ్మూరులోని సైన్స్ సెంటర్‌ను విద్యార్థులు సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో GGU ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కేవీబీ రాజు, IGCAR కల్పకం ప్రతినిధి జలజ మదన్మోహన్, APCOST ప్రాజెక్ట్స్ డైరెక్టర్ పి. శ్రీనివాస బాబు, GGU డైరెక్టర్ డాక్టర్ మురళీధర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### విజన్ అండ్ యాక్షన్ ప్లాన్‌పై

# ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సమీక్ష

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) బుధవారం నియోజకవర్గ స్థాయి విజన్ అండ్ యాక్షన్ ప్లాన్ (సివివిపియు) కార్యాలయాన్ని సందర్శించి, అధికారులు, సిబ్బందితో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా దర్బార్ (పిజిఆర్), పి4 కార్యక్రమాల పురోగతి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపిఎల్ఎస్) ఆధారంగా నియోజకవర్గంలో జరుగుతున్న కార్యక్రమాలు, అధికారుల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. అలాగే ఆగస్టు నెలకు సంబంధించిన 'స్వర్ణ రాజమహేంద్రవరం' సిటీ మాస పత్రికను పరిశీలించారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, రోజువారీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పై అంశాలపై రేపు సంబంధిత అధికారులతో సీఎవిపీఎ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు.



### సిఎం చంద్రబాబుకు

# పెన్షనర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 09 విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సానుకూ లంగా నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు సిహెచ్ మల్లిఖార్జున భాను కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎ.విద్యాసాగర్, ఇతర సంఘాల నాయకులు సిఎం చంద్రబాబుతో చర్చలు జరిపి ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు, కార్మికులకు పే రివిజన్ కమీషన్ నియామకం, డి.ఎ, డి.ఆర్ రెండు విడతలు మంజూరు, అదనపు పెన్షన్ 70 సంవత్సరాలు నిండిన వారికి 12 శాతం, 75 సంవత్సరాలు నిండిన వారికి 15 శాతం, 2027 జనవరి 1వ తేదీ నుంచి అమలు చేసేందుకు అంగీకారం కుదిరేలా చేసారని హర్షం వ్యక్తం చేసారు. పే రివిజన్ కమిటీ నియమించినందున ఐఆర్ (తాత్కాలిక భృతి) గత పిఆర్‌సి బకాయిలు, డిఎ, డిఆర్ బకాయిలు కూడా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రస్తుల పరిస్థితుల్లో ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అతి త్వరగా చెల్లించాలని విజ్ఞప్తి చేసారు. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఎ.విద్యాసాగర్, ఇతర సంఘ నాయకులు ముఖ్యమంత్రితో చర్చలు జరిపి సానుకూల ఫలితాలు, నిర్ణయాలు వెలువరించే దిశగా ప్రయత్నించడం పట్ల రాష్ట్ర పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ జి.ప్రభుదాస్ పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించారని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### రఘుదేవపురం గ్రామంలో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

## పంటల సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన
## విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం



**సీతానగరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవ పురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొరుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. శ్రీనివాస్ సీతానగరం మండల వ్యవ సాయాధికారి ఎ.గౌరీదేవి హాజరై రైతులకు పలు ముఖ్యమైన వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు రైతుల పొలాలను సందర్శించి ఈ-పంట నమోదు, పంటల సమగ్ర సస్యరక్షణ, పురుగులు మరియు తెగుళ్ల నివారణ, సమతుల్య ఎరువుల వినియోగం తదితర అంశాలపై సూచనలు చేశారు. పంటలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ, పురుగు లేదా తెగులు ప్రారంభ దశలోనే గుర్తించి, అవసరమైనప్పుడు మాత్రమే శాస్త్రీయ పద్ధ తుల్లో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం వల్ల పంటల పై కలిగే ప్రతికూల ప్రభావా లను తగ్గించేందుకు నీటి యాజమాన్యం, పంటల సంరక్షణ, సరైన సమయంలో వ్య వసాయ పనులు చేపట్టడం వంటి ముందస్తు చర్యలను పాటించాలని రైతులకు వివరించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను మాత్రమే వినియోగించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు. అనంతరం విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. రైతులకు అవసర మైన యూరియా, డీఏపీ ఎరువుల సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు డీలర్ల కు సూచించారు. ఏపి ఏఐఎంఎస్ పోర్టల్‌లో నమోదైన నిల్వలు, సరఫరా మరియు విక్రయ వివరా లకు అనుగుణంగా ఎరువుల పంపిణీ చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను విక్రయించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు మరియు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

### సీతానగరం పిహెచ్‌సిలో

# ప్రధానమంత్రి స్వాత్య మాతృత్వ అభియాన్



**సీతానగరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రధానమంత్రి స్వాత్య మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి వైద్యులు డాక్టర్.వి. భవాని డాక్టర్ ఎం.శైలజ రాణి శిబిరానికి వచ్చిన పరీక్షించి వారికి అవసరమైన రక్త పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందించారు. వీరిలో 11 మందిని హై రిస్క్ గర్భిణీలుగా గుర్తించారు .ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ నెలకు ఒకసారి డాక్టర్ తో వైద్య పరీక్షలు చేయించుకోవాలని,తగిన పౌష్టికాహారం తీసుకుంటూ మనసు ప్రశాంతంగా ఉంచుకొని విశ్రాంతి తీసుకోవాలని,వైద్యులు నిర్దేశించిన మందులు సమయానికి తీసుకోవాలని ద్రవపదార్థాలు తరచుగా తీసుకోవాలని, తద్వారా తల్లి మరియు తల్లి కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్ ఈ ఓ వై.యస్. రాయుడు, పీహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి,స్టాఫ్ నర్స్ కిరణ్మయి, ఎల్ టి శిల్పా, ఫార్మసిస్ట్ నగేష్,ఎం ఎల్ హెచ్ పిలు, ఎఎన్ఎం లు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి ఓపి సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య దేవాలయ నిర్మాణానికి కంబాల రూ.లక్ష విరాళం



**గోకవరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** గోకవరం-రాజమహేంద్రవరం మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న సూర్య భగవాన్ దేవాలయ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం అందించారు. మంగళవారం రాత్రి గోకవరం-తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు తోట సాయికి రూ.లక్ష విలువైన చెక్కును కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. గతంలో సూర్య దేవాలయం వద్ద అన్నదానం షెడ్ నిర్మాణానికి రూ.2 లక్షలు, అన్నసమారాధన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం అందించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం నూతనంగా చేపడుతున్న దేవాలయ నిర్మాణానికి మరోసారి రూ.లక్ష విరాళం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తోట



**రాయవరం, సెప్టెంబర్ 9, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చొల్లంగి అనంతలక్ష్మి కుటుంబాన్ని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు బుధవారం పరామర్శించారు. రాయవరం మండలం, వెంటూరు గ్రామంలోని అనంతలక్ష్మి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో వాసంశెట్టి రాధాకృష్ణ, చాపల అబ్బన్న, మాజీ ఎంపీటీసీ గుబ్బల సుబ్రహ్మణ్యం, మోర్తా ప్రసాద్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

విశ్వం వాయిస్ — తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు | వాహనాల అమ్మకం | ట్యూషన్ & & విద్య | ఉద్యోగ అవకాశాలు | సర్వీసు& రిపేర్లు | ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# విజయ్ అభిమానులకు క్రేజీ న్యూస్.. రణబాలి టీజర్ రిలీజ్




టాలీవుడ్ స్టార్, రౌడీ హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న మూవీ రణబాలి. ఈ మూవీ టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీకి సంబంధించిన క్రేజీ అప్డేట్ వచ్చింది. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ టీజర్ తాజాగా చిత్ర బృదం రిలీజ్ చేసింది. 19వ శతాబ్దం 1854-1878 మధ్య బ్రిటిష్ పాలన కాలం నాటి చారిత్రక నేపథ్యంలో రాయల సీమ ప్రాంత అధిపత్య పోరాటాలు, వాస్తవ ఘటనల ఆధారంగా ఈ మూవీ తెరక్కెతున్న విషయం తెలిసిందే. కాగా, రీసెంట్‌గా రిలీజ్ చేయగా సినిమా టీజర్ అదిరిపోయింది. ఇందులో విజయ్ దేవరకొండ శింగనమల బొబ్బిలి రణబాలి పాత్రలో కనిపించి, తన నటనతో అందగొట్టాడు. యాక్షన్ సీన్స్, తన డైలాగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా ఈ సినిమాకు మ్యూజిక్ ప్రాణం పోసిందని చెప్పాలి. సినిమాలో సంగీతం చాలా అద్భుతంగా ఉంది. అలాగే స్టార్ బ్యూటీ రష్మిక విజయ్ దేవరకొండ భార్య, జయమ్మ పాత్రలో తన నటనతో ఆకట్టుకుంది. మొత్తానికి టీజర్ సినిమాపై భారీ అంచనాలు పెంచేసింది. ఇక ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

# నేను ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశా..

### అప్పుడే ఆ హీరో గ్యాంగ్ అమ్మాయిని తీసుకెళ్లిపోయి..



టాలీవుడ్ రాక్ స్టార్ మంచు మనోజ్ రీఎంట్రీలో వరుసగా సినిమాలు చేస్తున్నాడు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ మెప్పిస్తున్నాడు. ఇప్పటికే మనోజ్ విలన్ గా చేసిన మిరాయ్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ హీరోగా నటిస్తోన్న దాదాలోనూ మనోజ్ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తోన్న ఈ స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా దాదా సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా తాజాగా యాంకర్ గానూ అవతారమెత్తాడు మనోజ్. కార్తీ హీరోగా నటించిన 'సర్దార్ 2' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తెలుగు ప్రమోషన్స్ లో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కూడా భాగమయ్యారు. ఇందులో భాగంగానే ఇటీవల కార్తీ, ఎస్.జె సూర్యలతో స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా విషయాలతో పాటు తన పర్సనల్ లైఫ్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు మనోజ్. ఇదేక్రమంలో కార్తీ సోదరుడు సూర్యతో తనకున్న అనుబంధాన్ని మంచు మనోజ్ షేర్ చేసుకున్నారు. "నేను సూర్య అన్నని చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. నేను 9వ తరగతి వరకూ చెన్నైలో చదువుకున్నా. పదో తరగతి నుంచి తిరుపతిలో చదివా. కాలేజ్ చదువులు పూర్తి చేసుకొని మళ్లీ చెన్నై వెళ్లాను. అప్పుడు చెన్నైలో నాకు తెలిసిన ఓ ప్రేమ జంటకు దగ్గరుండి పెళ్లి చేశాను. వాళ్లింట్లో పెద్దలు ఒప్పుకోకపోవడంతో నేనే పెళ్లి పెద్దగా మారి వారిద్దరినీ ఒకటి చేశాను. అయితే ఈ మ్యాటర్ కాస్తా సూర్య దగ్గరకు వెళ్లింది. అన్న గ్యాంగ్ వచ్చి ఆ అమ్మాయిని తీసుకెళ్లి పోయారు. ఆ అబ్బాయి ఏమో నా దగ్గరకు వచ్చి ఏడ్చాడు. దాంతో నేను నేరుగా సూర్య అన్న ఇంటికి వెళ్లాను. 'హాయ్ అన్నయ్య.. ఎలా ఉన్నారు?' అని అడిగాను. నేనెందుకు వచ్చానో అప్పటికే సూర్య అన్నకి తెలుసు. వాళ్లకి పెళ్లి చేసింది నేనే అని ఆయనకు ఆల్రెడీ తెలుసు. అయినా ఏమీ తెలియనట్లు.. 'ఏంటి మనోజ్.. ఇలా వచ్చావ్?' అని సూర్య అడిగారు. 'ఆ అమ్మాయిని ఇస్తే నేను తీసుకెళ్లిపోతాను' అని అన్నాను. 'రేయ్.. నువ్వు ఏం చేస్తున్నావో నీకు అర్థమవుతోందా?. అక్కడ ఉన్నది రెండు పెద్ద ఫ్యామిలీస్ రా. నువ్వొచ్చి పుసుక్కున ఇలా చేస్తే.. నీ వల్ల మధ్యలో నన్ను పెట్టారు. ఇప్పుడు ఆ రెండు కుటుంబాలకు నేను ఏమీ చెప్పలేకపోతున్నాను. నా మాట విని కొద్ది రోజులు ఈ విషయంలో సైలెంట్ గా ఉండరా మనోజ్. అన్నీ సర్దుకుంటాయి' అని సూర్య అన్నారు. అన్న చెప్పినట్టే నేను కొన్నాళ్లు సైలెంట్ గా ఉన్నాను. ఆ అమ్మాయి ఎవరితో ఉండాలని కోరుకుందో, హ్యాపీగా అతనితోనే కలిపాడు. ఈరోజుకీ వాళ్లిద్దరూ సంతోషంగా కలిసి జీవిస్తున్నారు' అని మంచు మనోజ్ చెప్పుకొచ్చారు.



# ఈ తరం ఈయన గురించి తెలుసుకోవాలి.. టాలీవుడ్ టాప్ యాక్టర్స్ తండ్రి...

పాత సినిమాలను నిశితంగా పరిశీలనగా చూసేవారికి బాగా గుర్తుండే నటుడు పి.జె.శర్మ. తెరమీద లాయర్‌గా, జడ్జిగా, పోలీస్ అధికారిగా ఓ పెద్దమనిషి పాత్రల్లో ఆయన అభినయం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కేవలం నటుడిగానే కాకుండా, ఎం.జీ.ఆర్, శివాజీగణేశన్, నంబియార్, మనోహర్, అశోకన్ వంటి తమిళ హీరోలు, విలన్లకు తన గంభీరమైన గొంతుతో తెలుగులో డబ్బింగ్ చెప్పి డబ్బింగ్ కళకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిన ప్రతిభావంతుడు పి.జె.శర్మ. ఆయన కుటుంబ నేపథ్యం కూడా చిత్ర పరిశ్రమతో విడదీయరానిది. డబ్బింగ్ కళకు హీరో ఇమేజ్ తెచ్చిపెట్టిన సాయికుమార్ పి.జె.శర్మ పెద్దకుమారుడు. ఇక వదల బొమ్మాళీ నిన్ను వదలా అంటూ తన స్వరంతో భయపెట్టిన రవిశంకర్ ఆయన రెండవ కుమారుడు. కేజీఎఫ్ వంటి చిత్రాల్లో నటించిన అయ్యప్ప పి. శర్మ ఆయన మూడవ కుమారుడు. ఇలా చిత్ర పరిశ్రమకు అంకితమైన కుటుంబానికి మూలపురుషుడు పి.జె.శర్మ. శర్మ పూర్తి పేరు పూడిపెద్ది జోగీశ్వర శర్మ. ఆయన 1933 మే 24న విజయనగరం జిల్లా కళ్లేపల్లిలో జన్మించారు. విజయనగరంలో చదువుకున్నారు. 12వ ఏట నుంచే రంగస్థల అనుభవం కలిగిన ఆయన, ప్రముఖ రచయిత ఆరుద్రకు దగ్గర బంధువు. జే.వి.సోమయాజులు, రమణమూర్తి బృందంలో చేరి కన్యాశుల్కం, కాటమరాజు వంటి అనేక నాటకాల్లో నటించారు. యవ్వనంలో ఉంగరాల జుట్టు, పొడగరి, అందగాడు కావడంతో అందరినీ ఇట్టే ఆకర్షించేవారు. నాటకానుభవం ఉన్నవారికి సినిమాల్లో అవకాశాలు లభించే ఆ రోజుల్లో, తను సినిమాల్లో నటించాలని 1958లో మద్రాస్ చేరుకున్నారు పి.జె.శర్మ. మద్రాసులో కళాకారుల అడ్డగా పేరుపొందిన పాండీబజార్‌లో నారాయణ కేఫ్, గీతా కేఫ్‌ల వద్ద భవిష్యత్తు గురించి కలలు కనేవారు. అక్కడే నటుడు, రచయిత రావికొండలరావుతో పరిచయం ఏర్పడింది. రావికొండలరావు రాసిన కథ కంచికి నాటకంలో విలన్ వేషం వేసి, కంగుమనే తన కంఠంతో, అభినయంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ నాటకం ఉత్తమ నాటకంగా ఎన్నికై, మద్రాస్ ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై ఎంతోమంది శ్రోతల్ని ఆకట్టుకుంది. అప్పటి నుంచి ఆకాశవాణి ప్రసారం చేసే ఎన్నో రేడియో నాటకాల్లో పి.జె.శర్మ పాల్గొన్నారు. కథ కంచికి నాటకాన్ని చూసిన దర్శకుడు కె.వి.రెడ్డి, అందులో నటించిన రాజబాబుకు, పి.జె.శర్మకు ఉమా చండీ గౌరీ శంకరుల కథ చిత్రంలో అవకాశాలు ఇచ్చారు.

# ప్రపంచ పారా ఆర్చరీ సిరీస్.. శీతల్ దేవికి స్వర్ణం



ప్రపంచ పారా ఆర్చరీ సిరీస్ స్టేజ్-3 టోర్నీలో చివరి రోజు భారత్ రెండు స్వర్ణాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించింది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో శీతల్ దేవి స్వర్ణం సాధించింది. కజికిస్థాన్‌కు చెందిన ఐజాదా సీడన్‌తో ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్‌లో శీతల్ దేవి 144-144తో సమంగా నిలిచింది. తర్వాత షూట్-ఆఫ్‌లో శీతల్ 10-9తో తేడాతో విజయం సాధించింది. దీంతో వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ సర్క్యూట్‌లో తన తొలి వ్యక్తిగత టైటిల్‌ను గెల్చుకుంది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఫైనల్‌లో రెండుసార్లు పారాలింపిక్స్ పతక విజేత అయిన హర్విందర్ సింగ్, భావన 6-0 తేడాతో లియాంగ్ కియురోంగ్- షియా లే (చైనా)లను ఓడించి పసిడి పతకాన్ని పట్టేశారు. ఇక, మిక్స్‌డ్ టీమ్ విభాగంలో తోమన్ కుమార్‌తో కలిసి శీతల్ దేవి కాంస్య పతకాన్ని కూడా సాధించింది. కాంస్య పతక పోరులో ఈ భారత జోడీ 157-145 తేడాతో సారా అల్-హమీద్ (ఇరాక్)ను ఓడించింది. పారా రికర్వ్ మహిళల వ్యక్తిగత విభాగంలో భావన కాంస్యం దక్కించుకుంది. భారత్‌కే చెందిన రాజశ్రీ రాథోడ్‌ను 6-0తో ఓడించి భావన కాంస్య పతకాన్ని సాధించింది. పారా కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగంలో సరిత 141-140 తేడాతో వాంగ్ హ్యుటింగ్(చైనా)పై విజయం సాధించి భారత్‌కు కాంస్య పతకాన్ని అందించింది. పారా కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తోమన్ కుమార్ 143-138 తేడాతో అబ్బాస్ కాధిమ్ (ఇరాక్)ను ఓడించి కాంస్యం అందుకున్నాడు.

# వన్డే అరంగేట్రంలోనే ప్రపంచ రికార్డు సమం



సౌతాఫ్రికా ఓపెనర్ జోర్డాన్ హెర్మాన్ తన వన్డే అరంగేట్రంలోనే భారీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. బుధవారం నమీబియాతో తొలి వన్డే మ్యాచ్‌లో 24 ఏళ్ల హెర్మాన్ అరంగేట్రం చేశాడు. ఆడుతున్నది తొలి మ్యాచే అయినా ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా చెలరేగిపోయాడు ఈ బ్యాటర్. జోర్డాన్ హెర్మాన్ 150 (126 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌లు) బాదేశాడు. దీంతో వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన తన దేశానికే చెందిన మాథ్యూ బ్రిట్జ్కే రికార్డును సమం చేశాడు. బ్రిట్జ్కే గతేడాది ముక్కోణపు సిరీస్‌లో లాహోర్‌లో న్యూజిలాండ్‌పై తన వన్డే అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో బ్రిట్జ్కే 150 (148 బంతుల్లో) పరుగులు చేసి వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు దాన్ని హెర్మాన్ సమం చేశాడు. నమీబియాతో మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన జోర్డాన్ హెర్మాన్.. టోని డిజోర్జి (72)తో కలిసి రెండో వికెట్‌కు 190 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 61 బంతుల్లో హాఫ్ సెంచరీ.. 93 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 348 పరుగులు చేసింది.

# మళ్లీ మెరిసిన ఇషాన్.. భారీ ఆధిక్యం.. ఈస్ట్ జోన్‌దే దులీప్ ట్రోఫీ



దులీప్ ట్రోఫీని ఇషాన్ కిషన్ నాయకత్వంలోని ఈస్ట్ జోన్ సొంతం చేసుకోనుంది. ఫైనల్‌లో ఇప్పటికే తొలి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం సాధించిన ఆ జట్టు.. సౌత్ జోన్‌కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా రెండో ఇన్నింగ్స్‌లోనూ దూకుడుగా ఆడేసింది. ఇక ఆటకు గురువారమే ఆఖరి రోజు. ఇప్పటికే 584 పరుగుల లీడ్‌లో ఉన్న ఈస్ట్ జోన్.. మ్యాచ్ ఫలితం డ్రా అయినా సరే టైటిల్‌ను దక్కించుకోనుంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 212/5తో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో మెరిసిన కెప్టెన్ ఇషాన్ కిషన్ (80; 98 బంతుల్లో) మరోసారి అదరగొట్టాడు. శిఖర్ మోహన్ (52; 85 బంతుల్లో) రాణించాడు. కుమార్ కుశాగ్రా (34బి), కొనైన్ ఖురైషీ (26బి) నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (8), అభిమన్యు ఈశ్వరన్ (3) విఫలమయ్యారు. సౌత్ జోన్ బౌలర్లలో సిరాజ్, త్రిపురణ విజయ్, నిదీష్, షేక్ రషీద్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అంతకుముందు ఓవర్ నైట్ 242/6 స్కోరుతో బుధవారం ఆటను ప్రారంభించిన సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 336 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ తిలక్ వర్మ (99: 211 బంతుల్లో 9 ఫోర్లు) త్రుటిలో సెంచరీని చేజార్చుకున్నాడు. చివరి వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 372 పరుగుల లీడ్ సాధించిన ఈస్ట్ జోన్.. సౌత్ జోన్‌ను ఫాలో ఆన్ ఆడించకుండా రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ జట్టు 708 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే.

### హాట్ కేకుల్లా అమ్ముడవుతున్న

# భారత్-న్యూజిలాండ్ సిరీస్ టికెట్లు

వచ్చే వారం నుంచి టీమ్‌ఇండియా వరుస సిరీస్‌లతో బిజిబిజీగా గడపనుంది. సెప్టెంబరు 13 నుంచి అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో తలపడనున్న భారత్.. తర్వాత ఆసియా క్రీడలు, వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. ఆ వెంటనే న్యూజిలాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. ఆతిథ్య జట్టుతో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. అక్టోబర్ 22న క్రైస్ట్‌చర్చ్‌లో జరిగే తొలి టీ20తో టీమ్‌ఇండియా టూర్ మొదలుకానుంది. రెండో టీ20 కూడా ఇదే వేదికలో జరగనుంది. 2019 తర్వాత తొలిసారి భారత జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లబోతుండటంతో మ్యాచ్‌లకు ఫుల్ క్రేజ్ ఏర్పడింది. మ్యాచ్‌ల టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుండటమే ఇందుకు నిదర్శనం. "సోమవారం సాధారణ ప్రజలకు మ్యాచ్‌ల టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. క్రైస్ట్‌చర్చ్‌లో భారత్‌తో జరగనున్న రెండో టీ20తో సహా పలు మ్యాచ్‌ల టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యే దిశగా ఉన్నాయి. ఈ మ్యాచ్ టిక్కెట్లు 75 శాతం అమ్ముడయ్యాయి. అక్టోబర్ 30న నాలుగో టీ20 జరగనున్న ఈడెన్ పార్క్ (ఆక్లాండ్)లో అధిక డిమాండ్ ఉంది. దీంతో మొదటిసారిగా స్టేడియం ఆరో అంచె సీటింగ్ తెరవవలసి ఉంది" అని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.

**టీమ్‌ఇండియా.. న్యూజిలాండ్ టూర్ ఇలా..**

**ఐదు టీ20ల సిరీస్**

అక్టోబర్ 22 - తొలి టీ20 (క్రైస్ట్‌చర్చ్)
అక్టోబర్ 24 - రెండో టీ20 (క్రైస్ట్‌చర్చ్)
అక్టోబర్ 27 - మూడో టీ20 (వెల్లింగ్టన్)
అక్టోబర్ 30 - నాలుగో టీ20 (ఆక్లాండ్)
నవంబర్ 1 - ఐదో టీ20 (హామిల్టన్)

**ఐదు వన్డేల సిరీస్**

నవంబర్ 4 - తొలి వన్డే (ఆక్లాండ్)
నవంబర్ 7 - రెండో వన్డే (వెల్లింగ్టన్)
నవంబర్ 10 - మూడో వన్డే (హామిల్టన్)
నవంబర్ 13 - నాలుగో వన్డే (మౌంట్ మౌంగనుయి)
నవంబర్ 15 - ఐదో వన్డే (మౌంట్ మౌంగనుయి)

**రెండు టెస్టుల సిరీస్**

నవంబర్ 19-23: తొలి టెస్టు (వెల్లింగ్టన్)
నవంబర్ 27-డిసెంబరు 1: రెండో టెస్టు (క్రైస్ట్‌చర్చ్)

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com